WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మార్చి 22, 2025 | సంపుటి - 21 | సంచిక 185 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పది ప్రశ్నపత్రం తారుమారు



- తెలుగుకు బదులు హిందీ ప్రశ్న పత్రం
- 2 గంటలు టెన్షన్.. టెన్షన్
- ఇద్దరు అధికారులు సస్పెన్షన్

**అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.**

2లో

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి21(నినాదం):**

మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు ఛైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు ఛైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు.

2లో



## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మార్చి21 (నినాదం):**

ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

▸▸తరువాయి2లో



## తెలంగాణలో వడగళ్ల వానలు

**ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు - వాతావరణ కేంద్రం హెచ్చరిక**



**తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.**

**హైదరాబాద్, మార్చి21(నినాదం):**

ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్ని చోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడిరది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది.

2లో

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

**సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి**




**హైదరాబాద్,మార్చి21(నినాదం):**

**తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు.**

2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడు పెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు




తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు.

2లో

### నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల

4

### హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

సిబిఐ విచారణకు బిజెపి పట్టు

విచారణలో దోషులను వదలబోమన్న సిఎం

4

### ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

### ఇద్దరు బాలికలు అదృశ్యం

కిడ్నాప్, పోక్సో కేసు నమోదు

2



## అబద్ధాలతో రేవంత్ సర్కార్ పాలన

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి21(నినాదం):**

రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸తరువాయి2లో

## ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నోట్ల కట్టలు

2లో

- అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది
- ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ



**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది.**

## వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్

**బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి | ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ**



***ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.***

**న్యూఢిల్లీ, నినాదం:**

విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం''గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు.

▸▸తరువాయి2లో

## రాజకీయ లబ్ధి కోసమే హిందీ వివాదం

- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

### హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు

**న్యూఢిల్లీ, నినాదం:**

దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని హోం మంత్రి అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తామని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి.

▸▸తరువాయి2లో



**రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు.**



# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో

# నోట్ల కట్టలు

న్యూఢిల్లీ, నినాదం:

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు– తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు– తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్ని ప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నగదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే ప్రక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు– తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియ రావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం

శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధానించేందుకు ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా "అగ్రి రోబో"లే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు డా.సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో–ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సూడాన్‌లో రాజకీయ అనిశ్చితి

**అధ్యక్షభవనాన్ని స్వాధీనం చేసుకున్న సైన్యం**

న్యూఢిల్లీ : దాదాపు రెండేళ్ల తర్వాత సూడాన్ సైన్యం ఖార్టూమ్‌లోని అధ్యక్ష భవనాన్ని ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఆర్‌ఎస్‌ఎఫ్ వర్గాలు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. దాదాపు రెండేళ్ల క్రితం రాజధాని ఖార్టూమ్‌లో భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది. దీంతో ఆ నగరంలోని చాలా ప్రాంతాలను ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. తాజాగా ఈ ప్రదేశంపై పట్టు– సాధించడం సైన్యానికి అతిపెద్ద విజయమనే చెప్పొచ్చు. ఇటీ–వల ఆర్మీ మధ్య సూడాన్‌లోని ప్రాంతాల్లో వరుసగా విజయాలు సాధిస్తోంది. గురువారం రిపబ్లికన్ ప్యాలెస్ వద్ద డ్రోన్లు, యుద్ధ విమానాలు దాడులు చేశాయి. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన.. రెండు బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది.



## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు– చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు–న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడిరచారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం– ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు–న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు–బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్

'100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోదీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోదీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్షం.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

న్యూఢిల్లీ :

మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్‌లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ–స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

## అబద్ధాలతో రేవంత్ సర్కార్ పాలన

గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడిరచారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి.




ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడిరది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.


## ఇద్దరు బాలికలు అదృశ్యం

**హైదరాబాద్, నినాదం:**

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చబొల్లారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం అయ్యారు. తమ కుమార్తెలు రెండు రోజుల నుంచి కనబడడం లేదని బాలికల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాలికల పేరెంట్స్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టా గ్రామ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు బాలికలిద్దరితో కలసి ఓయో రూమ్‌లో గడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరు ఈసీఐఎల్, మరొకరు దమ్మాయి గూడకు చెందిన వారిగా సమాచారం. కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడిరచారు. మరోవైపు ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక తనకు పరిచయమున్న 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కొద్ది రోజులకు పోలీసులు వెతికి పట్టుకున్నారు. భరోసా సెంటర్?కు తరలించి విచారించడంతో బాలిక ప్రెగ్నెంట్ అని తేలింది. నిందితుడిపై పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్‌సెస్) కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. అనంతరం బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ తరహా కేసులు గణనీయంగా పెరుగుతుండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. తెలిసీ తెలియని వయసులో ప్రేమ పేరుతో ఆడపిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారు. వీరిలో చాలా మందిని పోలీసులే గుర్తిస్తున్నారు. మరికొందరు వారంతటవారే ఇంటికి వచ్చేస్తున్నారు. మరికొంతమంది అయితే తిరిగి రావడానికి భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ వార్తల్లో చూస్తున్నాం. యువతులు తమకు సన్నిహితంగా మెలిగే వారితో ఆకర్షణకు లోనవడం.. ప్రేమ పేరుతో ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు.




## పది ప్రశ్న పత్రం తారుమారు



**మంచిర్యాల ప్రతినిధి, (నినాదం):**

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్రంలోని ఓ పరీక్ష కేంద్రంలో ఒక పేపరు బదులు మరొక పేపర్ కేంద్రానికి చేరుకుంది. ఈ సంఘటన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. జిల్లా వ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు అవంతరాలు ఎదురయ్యాయి. జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్ష కేంద్రంకు తెలుగు ప్రశ్న పత్రం బదులుగా హిందీ ప్రశ్న పత్రం చేరుకుంది. దీంతో ఈ విషయం బయటకు రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం గుర్తించిన పరీక్ష కేంద్రాల సిబ్బంది డీఈవో దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కలెక్టర్ కు సమాచారం అందించారు. హుటాహుటిన వారందరు పరీక్ష కేంద్రం చేరుకొని ప్రశ్న పత్రం హిందీ తీసుకొని తెలుగు ప్రశ్న పత్రం అందించారు. దీనికోసం 2 రెండు గంటల సమయం పట్టింది. విద్యార్థులకు ఉదయం 11:30 తెలుగు ప్రశ్న పత్రం ఇవ్వడంతో పరీక్ష మరో రెండు గంటల సమయం పొడిగించారు. రెండు గంటల పాటు టెన్షన్ వాతావరణ నెలకొంది. విద్యార్థులు తెలుగు పరీక్ష రాయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**పేపర్ లీకేజీ అవాస్తవం..**

**-కుమార్ దీపక్, కలెక్టర్**

మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం బదులు హిందీ ప్రశ్న పత్రం రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కేవలం బెండల్ ఓపెన్ చేయగానే అధికారులు తారుమారు అయినట్లు గుర్తించారు. వెంటనే మా దృష్టికి రావడంతో మరో బెండల్ తెప్పించి పరీక్ష నిర్వహించామని పేర్కొన్నారు. విద్యార్థులకు హిందీ ప్రశ్న పత్రం ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చే బాక్స్ ఒకదాని బదులు మరొకటి వచ్చిందని బెండల్ ఓపెన్ చేయగానే గుర్తించడంతో ఎలాంటి లీకేజ్ కాకుండా ఉందని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ జరగలేదని పేర్కొన్నారు. రెండు గంటలు ఆలస్యం కావడంతో విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**పకడ్బందీగా ఏర్పాట్లు..**

ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తొలి రోజు 9183 మంది విద్యార్థులకు 9163 మంది, ఒకసారి అనుత్తీ ర్ణులు అయినవారు 6 మంది విద్యార్థులకు ఇద్దరు హాజరయ్యారు. మొత్తం 99.74 హాజరు శాతం నమోదయింది. హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో భాగంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగింది. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత, పరీక్ష సమయానికి అనుకూలంగా విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు టి.జి.ఎస్.ఆర్.టి.సి. బస్సు సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ లేదు. పరీక్షల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 7032463114, 9440688034 లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **19 మార్చి, 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1. గుత్త జానకి రామారావు తండ్రి రామ శేషయ్య,** వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ గ్నాపిక ఎంటర్‌ప్రైజెస్, ఓ/ఓ: ఇం.నెం. 4-6-15/2/402, 4వ అంతస్తు, సాయి దర్శన్ ఎన్‌క్లేవ్, ఇఎస్ఐ దగ్గర, నాచారం-500076, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 501, ప్రసాదం అపార్ట్‌మెంట్స్, బాబానగర్, నాచారం, హైదరాబాద్-500076, **2. తుమ్మల దివ్య తండ్రి కృష్ణారావు,** వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 501, ప్రసాదం అపార్ట్‌మెంట్స్, బాబానగర్, నాచారం, హైదరాబాద్-500076, ఫోన్: 9666998997. **3. దేగావత్ బాలాజీ తండ్రి హరియ,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 313-100/ఎ, చైకి రామ్ కాలనీ, మల్లాపూర్, హైదరాబాద్-500076, ఫోన్: 9100430073. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 36,58,842/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై రెండు మాత్రమే) |

**స్థిరాస్తి యొక్క వివరణ: MALKATF2401300005 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **తుమ్మల దివ్య తండ్రి కృష్ణా రావ్,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 31.01.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1392/2024, **ఉప్పల్** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **తుమ్మల దివ్య తండ్రి కృష్ణా రావ్** పేరున ఉన్న ఆస్తి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, నాచారం, బాబానగర్, బ్లాక్ నెం. 6 వద్ద సర్వే నెంలు. 28 & 28/3లలో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణములో సగ భాగం అవిభాజ్యవాటాగా కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 16 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 17, **దక్షిణం:** ప్లాట్ నెం. 15, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 11.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: నాచారం
తేది: 19.03.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఎస్సీ వర్గీకరణపై.. ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- చారిత్రక నిర్ణయమనిమందకృష్ణ అభినందన



**అమరావతి, మార్చి21 (నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు దేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

# వైకాపాలో పొమ్మనలేక పొగపెట్టారు

- ఓడిని రజనీని పేటకు ఇన్‌ఛార్జ్ చేశారు
- త్వరలోనే టిడిపిలో చేరుతానన్న మర్రి రాజశేఖర్



**అమరావతి, మార్చి21 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజిపై మాజీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో గుర్తింపు లేదు.. తనను చులకనగా చూశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మర్రి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రజినీని బలోపేతం చేయడానికి తనను అవమానించారని మండిపడ్డారు. త్వరలో టీడీపీలో చేరుతానని మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ నుంచి తాను వెళ్లిపోవడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వైఖరినే కారణమని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తామని ఇవ్వలేదని మర్రి రాజశేఖర్ చెప్పారు. 2023 చివర్లో ఎమ్మెల్సీ ఇచ్చారని మర్రి రాజశేఖర్ గుర్తుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన రజినీని చిలకలూరిపేట ఇన్‌చార్జ్‌ని చేశారని చెప్పారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ రాజీనామా చేయడంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజినీ స్పందించారు. మర్రి రాజశేఖర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని విడదల రజనీ అన్నారు. మర్రి కుటు–ంబానికి వైఎస్ కుటు–ంబం ఎంతో గౌరవం ఇచ్చిందని తెలిపారు. మర్రి గెలుపు కోసం వైఎస్సార్ ప్రచారం చేశారని గుర్తుచేశారు. రెడ్‌బుక్ పాలనలో తన వాయిస్ వినిపించి ఉంటే.. మర్రి గౌరవం ఇంకా పెరిగి ఉండేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చెబితేనే తాను గుంటూరు వెస్ట్ నుంచి పోటీ– చేశానని విడదల రజినీ తెలిపారు. మర్రి రాజశేఖర్ రాజీనామా ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఎమ్మెల్సీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి చైర్మన్‌ను మర్రి రాజశేఖర్ కోరారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో టీ–డీపీలో (ఁఉ) చేరుతున్నట్లు– ప్రకటించిన విషయం తెలిసిందే. రాజీనామాకు ముందు రాజశేఖర్‌ను వైసీపీ అగ్రనేతలు బుజ్జగించేందుకు ప్రయత్నించారు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను టీ–డీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నానని మర్రి రాజశేఖర్ అన్నారు.

## మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న
# ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్




హైదరాబాద్(నినాదం): 'మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపండి – ఈరోజే ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ తో ప్రారంభించండి!' అనే ప్రభావవంతమైన కొత్త ప్రచారాన్ని ఫ్రీడమ్ హెల్తీకుకింగ్ ఆయిల్స్ ప్రారంభించింది. చిన్నవే అయినా అర్థవంతమైన జీవనశైలి మార్పుల ద్వారా మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వమని ప్రోత్సహించడానికి ఈ ప్రచారం ప్రారంభించింది. కెరీర్, ఇంటిపనులు, సంరక్షణను సమతుల్యం చేసుకోవడంలో ఎదురయ్యే రోజువారీ ఒత్తిళ్లతో, మహిళలు తరచూగా తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. స్వీయ సంరక్షణ యొక్క ఆవశ్యకతను నొక్కి చెబుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి దిశగా చురుకైన చర్యలు తీసుకోవడానికి వారిని ప్రేరేపించడం ఈ ప్రచారం లక్ష్యం. భారతదేశంలో మహిళల ఆరోగ్యం పరంగా ఆందోళనకరమైన ధోరణులను వెల్లడిస్తూ ది లాన్సెట్ రిపోర్ట్ (2022) విడుదల చేసిన ఫలితాలను ఈ ప్రచారం ప్రధానంగా వెల్లడిస్తుంది. ఈ అధ్యయనం ప్రకారం, 60శాతం మంది భారతీయ మహిళలు తగినంత శారీరక శ్రమ చేయటం లేదు , ఫిట్‌గా లేరు, 10 మందిలో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నారు. మహిళల్లో గుండె జబ్బులు 300శాతం పెరిగాయి. 57శాతం మంది భారతీయ మహిళలు వ్యాయామం చేయకపోవడం వల్ల అనారోగ్యంతో ఉన్నారు. ఈ గణాంకాలు మార్పు యొక్క తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. నడక, యోగా, డ్యాన్సింగ్ లేదా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఏదైనా ఇతర శారీరక శ్రమ ద్వారా కనీసం 30 నిమిషాల పాటు రోజువారీ వ్యాయామం చేయాలని ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇంట్లోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి మహిళలు శ్రద్ధ వహిస్తున్నట్లే తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రోత్సహించడానికి ఈ ప్రచారం కుటుంబాలకు ఆలోచనాత్మక సందేశాన్ని కూడా పంపుతుంది. ఈ సందేశాన్ని మరింత స్పష్టంగా ప్రజలకు చేరవేయడానికి , ఫ్రీడమ్ హెల్తీకుకింగ్ ఆయిల్ ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ ను పరిచయం చేసింది, మహిళలు తమ రోజువారీ దినచర్యలో భాగంగా కేవలం 30 నిమిషాల శారీరక శ్రమను చేయటం ద్వారా తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంతో, మహిళలు తాము సాధించగల మరియు స్థిరమైన ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించవచ్చని ఫ్రీడమ్ ప్రోత్సహిస్తుంది. జెమిని ఎడిబుల్స్ & ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ & మార్కెటింగ్ పి. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి మహిళలు పడే ఆందోళనను మనందరం చూశాము, తరచూగా వారు తమ స్వంత ఆరోగ్యాన్ని విస్మరిస్తారు . కుటుంబంలోని ప్రతి ఒక్కరి శ్రేయస్సు కోసం వారు శ్రద్ధ వహించినట్లే, మహిళలు తమ స్వంత ఆరోగ్యం కోసం 30 నిమిషాలు గడపాలని ప్రోత్సహించడానికి ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ ప్రచారం రూపొందించబడింది. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించే మరియు సమతుల్య ఆహారాన్ని నిర్ధారించే వంట నూనెను అందించడం ద్వారా మెరుగైన ఆరోగ్యం కోసం మహిళలు చేసే ప్రయాణంలో మద్దతు ఇవ్వడానికి ఫ్రీడమ్ హెల్తీకుకింగ్ ఆయిల్ కట్టుబడి ఉంది. మహిళలు తమ కుటుంబాల కోసం ఎంతగా శ్రద్ధ వహిస్తారో అంతే శ్రద్ధను తమ స్వంత ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలి. మంచి ఆరోగ్యం కోసం దయచేసి ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ లో మాతో చేరండి" అని అన్నారు. "లాన్సెట్ (2022) అధ్యయనం, మెరుగైన ఆహారం మరియు వ్యాయామం ద్వారా తమ ఆరోగ్యాన్ని నియంత్రించుకోవడానికి మహిళలకు ఒక మేల్కొలుపు పిలుపు" అని జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ చేతన్ పింపాలే అన్నారు. ఆయనే మాట్లాడుతూ ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్ వద్ద మీ ఆరోగ్యం ముఖ్యమని మేము విశ్వసిస్తున్నాము. ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ లో చేరడం ద్వారా మెరుగైన ఆరోగ్యం దిశగా మొదటి అడుగు వేయడంతో ఈరోజే మిమ్మల్ని మీరు ప్రాధాన్యతగా చేసుకోవాలని మహిళలను కోరుతున్నాము. మహిళలు రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయటంతో పాటుగా , ఆరోగ్యంగా తినటంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని మేము ప్రోత్సహిస్తున్నాము" అని అన్నారు. ఈ ప్రచారం కేవలం అవగాహన కార్యక్రమం కంటే ఎక్కువ – ఇది మహిళల ఆరోగ్యకరమైన జీవితం వైపు చిన్న కానీ అర్థవంతమైన అడుగులు వేయడానికి ప్రోత్సహించే ఉద్యమం. స్వచ్ఛత గుండె–ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందిన ఫ్రీడమ్ హెల్తీ వంట నూనె, సమతుల్య జీవనశైలిని పూర్తి చేసే వంట నూనెను అందించడం ద్వారా ఈ ప్రయాణానికి మద్దతు ఇస్తుంది.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలి

- ఆర్‌బిఎస్‌కె లో వేసవి కాలంలో అంగన్‌వాడి కేంద్రాలలో పర్యటించాలి
- బిపి,మధుమేహం వ్యాధిగ్రస్తులకు అవగాహన
- టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్ష
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి, మార్చి21(నినాదం) : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ శిబిరం,ఎన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు.గత 2 సంవత్సరాలుగా టీబీ కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఎన్.సి.డి సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి,మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవలసిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపలిటీ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు.జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలియేటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ–హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,టి.ఎన్.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించుకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర.సం. | రుణగ్రహీత/లు మరియు సహ–రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | **రుణ ఖాతా నెం.(లు): HL29EIL000079464** **1. శ్రీ/ శ్రీమతి బోయ తిరుమలేష్ నాయుడు తండ్రి బోయ తిరుమలేష్ నాయుడు** **2. శ్రీ/ శ్రీమతి బోయ కవితా నాయుడు భర్త బోయ తిరుమలేష్ నాయుడు** ఇరువురి నివాసం : 6-11-165/1/ఎ, డబ్ల్యుఎ, కర్ సెక్‌ఫిక్స్ కాలనీ, నార్ బీ బ్రైజ్, శివరాంపల్లి, తెలంగాణ-500 052, ఆరాధన స్కూల్ బ్యాక్ సైడ్, రాజేంద్రనగర్, తెలంగాణ-500 052 **మరియు** ఫ్లాట్ నెం. 27/ఎ, ఇం.నెం.6-11-167/27, కాటేధాన్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం & జిహెచ్ఎంసి రంగారెడ్డి జిల్లా, తెలంగాణ కాటేదాన్ గ్రామం: రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500052 | ₹ 35,00,000/-/- | 17.03.2025 **తేది: 14.03.2025** నాటికి రూ. **36,21,270/-** (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల డెబ్బై మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి కాటేధాన్ గ్రామంలో గల 100.00 చ.గ.లు లేదా 83.6 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం సర్వే నెం.16/ఎ & 16/ఎఎ లలో నెం.27/ఎ గల ప్లాట్ యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** ఇం.నెం.6-11-167, ఫోగోపేల్, **దక్షిణం :** వీరేశం ఇం.నెం.6-11-164, **తూర్పు :** కమ్యూనిటీ హాల్, **పడమర :** 15'-0" వెడల్పు రోడ్. |
| 2. | **రుణ ఖాతా నెం.(లు): HL23HBD000090774** **1. శ్రీ/శ్రీమతి తమ్మన ఆరతి** **2. శ్రీ/శ్రీమతి వెంకట్ సత్య రమణ మూర్తి తమ్మన** ఇరువురి నివాసం : ఇం.నెం.6-72/140, ఎస్టిఆర్ నెం.3, సాయి నిలయం శశాంక్ ఎన్‌క్లేవ్, సుకనయ ట్యూషన్స్, హైదరాబాద్, తెలంగాణ -500 083 **మరియు** ఫ్లాట్ నెం. 22, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం.13-134/5/22, ప్లాట్ నెం. 42 & 43, భాగ్యనగర్ కాలనీ, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్ గ్రామం, శివర్ ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509 216. | ₹ 17,80,000/- | 17.03.2025 **తేది: 14.03.2025** నాటికి రూ. **20,32,761/-** (రూపాయలు ఇరవై లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల అరవై ఒక్కటి మాత్రమే) | జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి మరియు సబ్ రిజిస్టర్ ఫరూఖ్‌నగర్ అధికార పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్‌నగర్ (షాద్‌నగర్) గ్రామశివారు, భాగ్యనగర్ కాలనీ, కీర్తి అపార్ట్‌మెంట్‌లో గల సర్వే నెం.180/ఎ (అసెస్‌మెంట్ నెం.1187014065)లలో 746.00 చ.అ.ల ఆర్‌సిసి నిర్మిత ప్లింత్ ఏరియా (కాంప్లెక్స్ భవనములో గ్రౌండ్ ఫ్లోర్)తో 24.4 చ.గ.ల విస్తీర్ణం ఫ్లాట్ నెం.22పై నెం.42 & 43 గల ప్లాట్‌పై అవిభాజ్యవాటా ఆర్‌సిసి ఇంటి బిల్డింగ్ నెం.13-134/5-22 యావత్తు. **సరిహద్దులు (అసెస్‌మెంట్ నెం.1187014065) : ఉత్తరం :** పార్కింగ్, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** 7'-0" కారిడార్, లిఫ్ట్ & మెట్లు, ఖాళీ ప్రాంతం |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.

సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం : హైదరాబాద్/ రంగారెడ్డి/ తెలంగాణ,
తేది : 17.03.2025

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PIC039179

యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

### డిమాండ్ నోటీసు

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, న్యూ ఢిల్లీ, భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ. 3466(ఇ) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1)లోని క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్ (4) క్రింద ఆర్థిక సంస్థ మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద నమోదైన కంపెనీగా నమోదిత కార్యాలయం: IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ- 680567 మరియు భారత దేశంలోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల యొక్క నిర్మాణం మరియు/లేదా కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ లోన్స్ వ్యాపారం చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ 2లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందియున్నారు మరియు SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్‌ను జారీ చేసినారు. కాని కొన్ని కారణాల వలన కొన్ని నోటీస్‌లు అందజేయబడలేదు. అందుకు అదనముగా దిగువ పేర్కొనబడిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం ఈ బహిరంగ నోటీస్ రూపములో సదరు రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ- రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | ఎన్‌పిఎ తేది | పంపిన నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ఆసిఫ్ బాషా సయ్యద్, రెహానా బేగం సయ్యద్, నూర్ మహ్మద్ షేక్/MO90LALONS000005011888/ కడప | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 516360, కడప, 122.5 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 492-1బి పైకి, ప్రొద్దుటూర్ గ్రామ పొలాలల్లోని పాత వార్డు నెం.5, దస్తగిరిపేట వీధిలో ప్రొద్దుటూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు ఉప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వై.ఎస్.ఆర్. (కడప) జిల్లా వద్ద ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 1014020255, పాత డి.నెం. 13/304 ఆ తరువాత డి.నెం. 13/346 మరియు ఇప్పుడు డి.నెం. 16/93-1 కలిగిన స్థలముతో పాటు ఆర్‌సిసి గృహం యావదాస్తి. తూర్పు-వర సందు మరియు లైన్ మసీద్ ఆస్తి, పడమర-సందు రాస్తా, దక్షిణ-ఉమ్మడి వర సందు, నిమ్మకాయల కృష్ణచే విక్రయించబడిన ఇల్లు, ఈ సరిహద్దులలో, ఉత్తర-ఉమ్మడి గోడ మరియు ముంద్లపాటి షరీఫ్ ఇల్లు. | 15-02-2025 | 20-02-2025 & Rs.1291945/- |
| 2 | పి నల్లమ్మ, బి బీరన్న, పూజారి వెంకట అశోక్/MHL00360015939/ కడప | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 515641, పి.ఓ. కనగనపల్లి, శ్రీ సత్యసాయి జిల్లా, కనగనపల్లి మండలం, కనగనపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌డి హిందుపురము & ఎస్ఆర్‌డి చెన్నకోటపల్లిలో ఉన్న బి.సి. కాలనీ-2, ఎస్.నెం. 353, డి.నెం. 7-15, హెచ్.ఎస్.-0.012. తూర్పు-రస్తా, పశ్చిమ-ఈశ్వరయ్య ఇల్లు, దక్షిణ- రామంజి యొక్క ఓపెన్ సైట్, ఉత్తరం- ఈశ్వరయ్య ఇల్లు. | 15-02-2025 | 20-02-2025 & Rs.717158/- |
| 3 | మోటుపల్లి చిన్ని, మోటుపల్లి నాగేశ్వరరావు/MHL00310022893/విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521125, కృష్ణా జిల్లా, పి.ఓ. మోపిదేవి, మోపిదేవి మండలం, పెదప్రోలు గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 603/1, అస్సెస్‌మెంట్ నెం. 161 (ట్యాక్స్ రిసీప్ట్ ప్రకారం), డోర్ నెం. 1-160, 338.8 చ.గ.ల విస్తీర్ణం, తూర్పు- కర్రసూరి వెంకటేశ్వర రావు దారి, పడమర- పంచాయతీ రోడ్డు, దక్షిణం: కారుమూరి వెంకటేశ్వరరావు ఇల్లు, ఉత్తరం: మోటుపల్లి మరియ్య ఇల్లు. | 15-02-2025 | 20-02-2025 & Rs.369399/- |
| 4 | కొండా సీతా రాములు, కొండ గోపాల కృష్ణ/MHL00310023336/ విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521228, ఎన్‌టిఆర్ జిల్లా, పి.ఓ. కావులూరు, జి.కొండూరు, సిఎస్ఐ చర్చ్ సమీపాన, జి. కొండూరు మండలం, కావులూరు గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నెం. 338-1జె, అస్సెస్‌మెంట్ నెం. 1490, డోర్ నెం. 7-240, 72.6 చ.గ.ల గజాల విస్తీర్ణం. తూర్పు: కొండా ముత్తయ్య యొక్క ఇల్లు, పశ్చిమం: కొండ సత్యవేదం యొక్క ఇల్లు, దక్షిణం: కొండ కోటేశ్వరరావు యొక్క ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. | 15-02-2025 | 20-02-2025 & Rs.424620/- |
| 5 | లావుడియా నాగమణి, లావుడియా రాజా/MHL00310029235/ విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521230, పి.ఓ. మైలవరం, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా, మైలవరం మండలం, వెదురుబీదం గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నెం. 85/2, అస్సెస్‌మెంట్ నెం. 959, డోర్ నెం. 4/103, 387.2 చ.గ.ల విస్తీర్ణం. తూర్పు- లావుడియ భిలియ్యా ఆస్తి, పశ్చిమం: రోడ్డు, దక్షిణం: లావుడియా సక్రు ఆస్తి, ఉత్తరం- దారవతు వెంకటేశ్వరరావు ఆస్తి. | 15-02-2025 | 20-02-2025 & Rs.529814/- |
| 6 | భూక్య బోడిమ్మ, భూక్య నాణిక్య/MLAP0031031959 /విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521230, జిల్లా- ఎన్‌టిఆర్, పి.ఓ. చంద్రాల, మైలవరం, మైలవరం మండలం, వెదురుబీడెం గ్రామ పంచాయతీ, కనిమెర్ల గ్రామం, ఆర్ఎస్ నెం. 48-1బి, అస్సెస్‌మెంట్ నెం. 716, డోర్ నెం. 5-33, 387.2 చ.గ.ల విస్తీర్ణం. తూర్పు-రోడ్డు, పశ్చిమం- భూక్యా మోటో ఆస్తి, దక్షిణం: భష్యక్యా చిట్టావు ఆస్తి, ఉత్తరం- రోడ్డు. | 15-02-2025 | 20-02-2025 & Rs.532616/- |
| 7 | దేరంగుల రాజేశ్వరి, దేరంగుల మల్లిఖార్జునరావు/ MHL00310034795/ విజయవాడ | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521212, ఏలూరు, పి.ఓ. అడవినెక్కలం, ఏలూరు జిల్లా, నూజివీడు ఎస్ఆర్ఓ, అగిరిపల్లి మండలం, ఎస్ఎ పేట బొద్దనపల్లి పరిధి, అస్సెస్‌మెంట్ నెం. 138, ఆర్ఎస్ నెం. 242/1, డోర్ నెం. 1-2ఎ, 242 చ.గ.ల విస్తీర్ణం. తూర్పు- రోడ్, పశ్చిమం: కాలనీ రోడ్, దక్షిణం -రోడ్, ఉత్తరం- తిరుపతిరాఘవులు మరియు ఇతరుల ఆస్తి. | 15-02-2025 | 20-02-2025 & Rs.646391/- |
| 8 | రియాజ్ సయ్యద్, రబియా బస్రీ సయ్యద్, శ్రీనివాసులు నూకల/NLAP0036006056 /కడప | ఆంధ్ర ప్రదేశ్, పిన్: 516360, వైఎస్ఆర్ కడప, ప్రొద్దుటూరు, పి.ఓ. ప్రొద్దుటూరు, కడప, ప్రొద్దుటూరు టౌన్ & మునిసిపాలిటీ, వార్డ్ నెం:19, అసెస్‌మెంట్ నెం:1014023845, జోకిపాలెం స్ట్రీట్, వార్డ్ నెం-19, రామేశ్వరం గ్రామ పొలాల్లోని సర్వే నెం-521 పైకి 23 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం:19/181లో ఆర్‌సిసి ఇల్లు. తూర్పు-రస్తా, పడమర: సి -షెడ్యూల్‌లోని జాకిర్‌హుస్సేన్‌కు చెందిన ఇల్లు, దక్షిణం- బి-షెడ్యూల్ ఉమ్మర్‌హుస్సేన్ సైట్, ఉత్తరం -సంధు రాస్తా & ఎ షెడ్యూల్ ఆస్తి. | 16-02-2025 | 20-02-2025 & Rs.780282/- |
| 9 | కద్దెల రాజు, కందాల రామవ్వ, కందేల ప్రసాద్/NLAP0111011610/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ- 502103, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ అర్బన్ మండలం, నర్సాపూర్ గ్రామం, హనుమాన్ నగర్ వద్ద ఉన్న 120 చ.గ.లు లేదా 1080 చ.అ.ల మొత్తం ఏరియా, సర్వే నెం. 82/బిలోని ఇంటి నెం. 15-4-13/సి. తూర్పు-రోడ్డు, పడమర-ఇతరుల ఓపెన్ ప్లేస్ దక్షిణం-కందేల వీరేశం ఇం.నెం. 15-4-13/సి దక్షిణం వైపు, ఉత్తరం-ఇతరుల ప్లాట్లు | 15-02-2025 | 20-02-2025 & Rs.361348/- |
| 10 | సుంకు శివ,సంకు రోజా, మేకల సుమన్/NLAP0111017432/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్: 503185, జిల్లా: నిజామాబాద్, పి.ఓ. రాకాసిపేట్, బోధన్, బోధన్ మండలం, రాకాసిపేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 60.00 చ.అ.ల ఎసిసి షీట్స్ ఆస్తి మరియు 235.75 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ కట్టుబడి ప్రదేశము & 900 చ.అ.లు లేదా 100 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ ఇంటి నం. 1-1-1053 యావదాస్తి. తూర్పు-శోభ ప్లాట్, పడమర-బాదర్ ప్లాట్, దక్షిణం-కరీం ఇల్లు & రోడ్డు, ఉత్తరం- ఎంపిఎల్ రోడ్ | 15-02-2025 | 20-02-2025 & Rs.280706/- |
| 11 | ఫర్జానా బేగం, మహమ్మద్ అబ్దుల్ ముంతకీమ్, ఎండి అబ్దుల్ వాహెద్/ NLAP0111008188/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్ం 504106, నిర్మల్ జిల్లా, పి.ఓ. నిర్మల్, నిర్మల్ మున్సిపాలిటీ, నిర్మల్ టౌన్ కోడ్ నెం. 1921019 మండలం, ప్రియదర్శినగర్ వద్ద ఉన్న మొత్తం 4470.00 చ.అ.ల ఏరియా విస్తీర్ణము, మున్సిపల్ ఇం.నెం. 5-11-51/3డి5ఎ పాతది, కొత్తది -5-11-716. తూర్పు-రజాక్ అలీ ఇల్లు, పడమర-ఆదిల్ బిన్ యాహ్యా ఓపెన్ ప్లేస్, దక్షిణం-ఇతరుల ఇల్లు, ఉత్తరం- 40-0 వెడల్పు రోడ్డు. | 16-02-2025 | 20-02-2025 & Rs.1455756/- |

ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పై, పైన చూపించిన విధముగా రావల్సిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా వారిని కోరుతూ పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. రావల్సిన పూర్తి బకాయి మొత్తం మరియు తదపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనచో, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు. చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొనబడిన విధముగా ఇతర పద్ధతులలో నోటీసుల యొక్క సర్వీస్ కొరకు చర్యలు కూడా తీసుకొనబడినవి. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు నోటీస్ ప్రచురణ తేదికి ముందుగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు మరియు MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో తిరిగి చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీరు గమనించగలరు. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతుల రూపములో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 22.03.2025, ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కార్మికుల వేతన వెతలు..


- పారిశుద్ధ్య కార్మికుల వెట్టి చాకిరి
- వేతనం పెరగలేదు ఉన్నది రావటం లేదు
- రోగాల బారిన పడుతున్న వైనం
- గత 3 నెలలుగా జీతాలు అందని దుస్థితి
- కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 343 మల్టీ పర్పస్ వర్కర్స్



**కోదాడ,నినాదం :** స్వచ్ భారత్ పేరిట వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్న పాలకులు నిత్యం గ్రామపంచాయతీలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టే మల్టీపర్పస్ వర్కర్లకు కనీస వేతనాలు అందించడం లేదు... ప్రస్తుతం వారికి జీతాలు పెంచడం లేదు గత కొన్ని 3 నెలలుగా ఉన్న జీతాన్ని చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా చేస్తూ అందరికీ ఆరోగ్యంగా ఉండేలా కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మాత్రం అనారోగ్యానికి గురవుతున్నారు. అయినా వారి గురించి పట్టించుకునే వారు కనిపించడం లేదు. వేతన సవరణలో భాగంగా ప్రభుత్వం ప్రస్తుతం వీరి నెల జీతం 9500 రూ. అందిస్తుంది. కానీ ప్రభుత్వం 50శాతం వేతనాన్ని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ పెంచలేదు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కోదాడ మండలం70, అనంతగిరి మండలం 66, మునగాల60, చిలుకూరు 48, నడిగూడెం 46, మోతే 53 , మొత్తం 343 మంది మల్టీ పర్పస్ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు వారందరికీ వేత సవరణలో భాగంగా 9500 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇవి కూడా రెండు మూడు నెలలకు ఒకసారి ఇస్తూ ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 30 పెంపును పారిశుద్ధ్య కార్మికులకు వర్తింపచేయలేదు . నిత్యం మురుగు కాలవలు దుర్వాసన వస్తున్న భరిస్తూ వాటిని శుభ్రం చేస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురవుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో అప్పులు చేసి ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవలసిన దుస్థితి నెలకొంది .తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు వేడుకుంటున్నారు. ప్రతి నెల వేతనాలు సక్రమంగా అందించడంతోపాటు 30శాతం వేతనాలు పెంపు వర్తింపజేయాలని పిఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత కల్పించాలని మల్టీపర్పస్ వర్కర్స్ కోరుతున్నారు.

### ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

**– మాదాసు ప్రసాద్ పాలవరం గ్రామపంచాయతీ సిబ్బంది**



ప్రతి నెల వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు రాకపోవడంతో వేతనాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారని, గత మూడు నెలలుగా కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రతినెల సక్రమంగా జీతాలు తమ అకౌంట్లో పడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# దక్షిణాధిపత్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని ద్దుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడ మెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులే దన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడిరచుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడు తున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిర గరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.


# డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ

**నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ**

**సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల**

**చెన్నై, నినాదం:**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ– సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.



# హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

**సిబిఐ విచారణకు బిజెపి పట్టు**

**విచారణలో దోషులను వదలోమన్న సిఎం**

బెంగళూరు :

కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష భాజపా నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు– తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని.. చట్టప్రకారం దోషులకు తప్పక శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. ఉన్నతస్థాయి కమిటీ–తో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ అసెంబ్లీలో భాజపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. దీంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీ–వల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటు–న్నారని పేర్కొన్నారు.

## గ్లేసియర్లు అతిగా కరిగితే

# పెను ప్రమాదమే !



**(22 మార్చి "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా)**

జీవులకు ప్రాణాధారం జలం. భూగృహంపై జీవకోటి ఉనికికి కారణం ద్రవరూపంలో ఉన్న నీరు మాత్రమే. అతి ముఖ్య సార్వత్రిక ద్రావణిగా జలధారలు భూఉపరితలంపై నిరంతరం ప్రవహిస్తానే ఉన్నాయి. భూమిపై ఉన్న జల సంపదలో అత్యధిక మొత్తం సముద్ర జలం రూపంలో లేదా హిమానీన



దాలు లేదా గ్లేసియర్స్ రూపంలో ఉండడంతో పాటు కేవలం 3 శాతం మాత్రమే మంచి నీటి జలంగా మానవాళికా అందుబాటులో ఉంటున్నది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన నీటి కొరత లేదా నీటి ఒత్తిడిని అనుభవిస్తున్నది. నేడు మార్కెట్‌లో నీటిని పాల వలె అధిక ధరలకు కొనుక్కోవలసిన అగత్యం ఏర్పడింది. రానున్న కొన్ని దశాబ్దాల్లో నీటి కొరత ఎక్కువై దేశాలు, ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు 2.2 బిలియన్ల ప్రజలకు సురక్షిత నీరు అందడం లేదు. రాను రాను నీటి కొరత పెరిగి గొంతులు ఎండిపోయే ప్రమాదం కూడా ఏర్పడనుందని అర్థం అవుతున్నది. మంచి నీటి వనరుల్లో నదులు, చెరువులు, సరస్సులు, వాగులు వంకలు, భూగర్భ జలాలు లాంటి నీటి నిల్వలు వస్తాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–6 ప్రకారం "2030 నాటికి అందరికీ నీరు – పారిశుద్ధ్యం" అనే లక్ష్యం సుసాధ్యం అయ్యేట్లుగా కనిపించడం లేదు. పెరుగుతున్న జనాభా, వ్యవసాయ – పరిశ్రమలకు నీటి అవసరాలు పెరగడంతో రానున్న రోజుల్లో ప్రపంచ మానవాళి నీటి ఒత్తిడి సంక్షోభంలో పడే విధంగా కనిపిస్తున్నది.

**హిమానీనదాల పరిరక్షణే తక్షణ కర్తవ్యం :**

ఐరాస ప్రతి ఏట 22 మార్చిన "ప్రపంచ నీటి దినోత్సవం లేదా వరల్డ్ వాటర్ డే"ను 1993 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. నేటి పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాల పెరగడం, హరిత గృహ వాయువులు అధికం కావడం, భూతాపం పెరగడం లాంటి కారణాలతో హిమానీనదాలు లేదా గ్లేసియర్లు వేగంగా కరుగుతూ తరుగుతూ రానున్న ప్రమాద హెచ్చరికగా మారనున్నాయి. గ్లేసియర్లు వేగంగా కరగడం వల్ల సముద్ర మట్టాలు పెరగడం జరిగి మానవాళికా మరో ప్రమాద ఘంటికలు మోగించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. హిమానీనదాల పరిరక్షణ కేంద్రంగా నేటి మానవాళి తన దృష్టిని పెట్టవలసి ఉందనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని 2025 ప్రపంచ నీటి దినం ఇతివృత్తంగా "హిమానీనదాల పరిరక్షణ లేదా గ్లేసియర్స్ ప్రిజర్వేషన్" అనబడే అంశశం కేంద్రంగా అవగాహన కలిపించడం జరుగుతున్నది.

**2025 - అంతర్జాతీయ హిమానీ నదాల సంవత్సరం:**

హిమానీనదాల పరిరక్షణే ఏకైక లక్ష్యంగా చేసుకొని 2025 ఏడాదిని "అంతర్జాతీయ హిమానీనదాల సంవత్సరం"గా కూడా ప్రకటించు తగు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ప్రప్రథమంగా 2025, మార్చి 21న "ప్రపంచ గ్లేసియర్స్ దినం" కూడా నిర్వహించడం జరిగింది. క్రియోస్పియర్, వాతావరణ మార్పులు, నీటి చక్రం, ఆర్థికాభివృద్ధి, పర్యావరణం, పౌర సమాజాల మధ్య నెలకొని ఉన్న సంబంధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. నీరు ద్రవ రూపంలో కాకుండా ఘన మంచు రూపంలో అధికంగా ఉన్నపుడు దాని ప్రతికూల ప్రభావం భూమిపై పడుతుంది. దీనితో పాటు 2025–34 దశాబ్దాన్ని కూడా "క్రియోస్పియరిక్ సైన్సెస్ చర్యల దశాబ్దం"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో నీరు – పారిశుద్ధ్యాలకు సంబంధించిన నివేదికను "వాటర్ టవర్స్ : మౌంటేన్స్ అండ్ గ్లేసియర్స్" అనబడే పేరుతో విడుదల చేయడం జరిగింది.

**హిమానీనదాలను రక్షించుకునే మార్గాలు:**


భూతాపం పెరిగిన కొద్ది హిమానీనదాలు క్రమంగా, వేగంగా కరుగుతూ తరిగిపోతున్నాయి. అధిక మొత్తంలో హిమానీనదాలు కరిగితే వరదలు, కొండచరియలు విరిగి పడడం, సముద్ర మట్టాలు పెరగడం, కరువు కాటకాలు రావడం, జీవ వ్యవస్థల్లో లోపాలు జరగడం లాంటి ప్రతికూలాలు అనుభవంలోకి వస్తాయి. 2023లో గ్లేసియర్స్ కరగడం వల్ల 600 గీగాటన్నుల నీరు వ్యర్థంగా ప్రవహిస్తున్నది. భూగోళంపై ఉన్న మంచి నీటిలో 70 శాతం వరకు మంచు రూపంలోనే ఉంటున్నది. గ్లేసియర్స్ కరగడంతో 1900 నుంచి నేటి వరకు దాదాపు 20 సెమీ సముద్ర మట్టం పెరగడం గమనించారు. భూతాపాన్ని తగ్గిస్తేనే గ్లేసియర్స్ కరిగే వేగం అదుపు చేయబడి ఉంటుందని తెలుసుకోవాలి.

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 2025 నివేదిక "సహజ వనరుల కొరత" ఆధారంగా విడుదల చేయబడింది. రానున్న రోజుల్లో అతి ముఖ్యమైన కొరత ప్రమాదాల్లో 4వ స్థానం నీటి ఒత్తిడి స్వీకరించడం జరుగుతున్నది. నీరు తాగడానికి, పారిశుద్ధ్యానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యత కాపాడడంలో సఫలీకృతం అవుతున్నది. ప్రపంచ నీటి దినం వేదికగా నీటి వనరులను కాపాడడంతో పాటు హిమానీనదాల వేగవంతమైన కరగడాన్ని కూడా తగ్గించడానికి ప్రజలకు పలు మార్గాల్లో ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సింది ఉన్నది. సహజ వనరైన నీటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, నీటిని ఆదా చేస్తూ, హిమానీనదాలను రక్షించుకుంటూ రాబోయే తరాలకు సుజల వాతావరణం కల్పిద్దాం, నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# సత్యానికి ఓటమి తాత్కాలికమే !

**సత్యానికి తాత్కాలిక ఓటమి ఉంటుంది. అయితే శాశ్వత కీర్తిని మాత్రం పొందుతుంది. మన పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు ఇదే చెబుతున్నాయి. సత్యం మరచిన వారు సమాజంలో అరచకాలకు పాల్పడతారు. సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వం లోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింప బడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప**



**ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి. అప్పుడే మనిషి సుఖశాంతులతో జీవించగలడు.**

# ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం

హైదరాబాద్ :

రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడిరచారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు



కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్‌ప్లాన్

- భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ
- అవసరమైన మేర రోడ్ల విస్తరణ
- నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి
- విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష





**అమరావతి, మార్చి21(నినాదం న్యూస్):** నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ఎ÷-లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లు-గానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ఎ÷-లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు

- శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం





**తిరుమల, మార్చి21(నినాదం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్స్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. కాగా దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏడాది తిరుమలలో ఒక్క రోజు అన్నదానానికి అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే.

## ఏపీలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

- డిజిపి ఆదేశాలతో ఈగిల్ బృందాల తనిఖీలు



**విజయవాడ, మార్చి21(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజెన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

# పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదం

- ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి
- కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు
- దాడి ఘటనపై విచారణకు ఛైర్మన్ కొనకళ్ల ఆదేశం



**బెంగళూరు, మార్చి21 (నినాదం న్యూస్):** పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా జరిగిన దాడిపై ఏపీ ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. ఈ దారుణంపై కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయగా.. అక్కడి ఉన్నతాధికారులు కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు- విధించారు. ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై విచారణ జరపాలని బెంగళూరులోని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. కడప జిల్లా ఆర్టీసీ డ్రైవర్‌పై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ తీవ్రంగా దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రొద్దుటూరు డిపోలో పనిచేసే ఎన్ఆర్ఎస్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా గురువారం బెంగళూరుకు వెళ్లగా.. పార్కింగ్ విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఎన్ఆర్ఎస్ రెడ్డిపై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ముఖంపై పిడిగుద్దులు కురిపిస్తూ.. కింద పడేసి కాళ్లతో తన్నాడు. బాధతో అతడు ఆర్తనాదాలు చేసినా వదలకుండా చితకబాదాడు. ఈ ఘటనపై ఏపీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలు మండిపడ్డాయి. తక్షణమే కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసేలా ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. దీంతో ఈ వ్యవహారంపై ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. బెంగళూరులోని ఏపీఎస్ఆర్టీసీ ట్రాఫిక్ మేనేజర్ ద్వారా కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయించడంతో సదరు ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేశారు. బెంగళూరులో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి ఘటనపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును ఆదేశించారు. దాడి చేసిన కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలని సూచించారు. దాడికి గురైన ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఎండీకి ఆదేశాలు జారీ చేశారు.

## నేడు కర్నూలు పర్యటనకు పవన్‌కళ్యాణ్

- భారీగా ఏర్పాట్లుచేసిన జిల్లా యంత్రాంగం



**కర్నూలు, మార్చి 21 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది.. ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు పవన్.. పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు కలెక్టర్. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు-, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు సభకు 4వేల మంది వరకు హాజరు కానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, పూడిచర్లలో ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లనున్నారు.

## ఎస్సార్ కళాశాలలో పి4 జిల్లాస్థాయి పోటీలు నిర్వహణ

**విజయవాడ, మార్చి21(నినాదం న్యూస్):** ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేదరిక నిర్మూలన జీరో ప్రవర్తి అనే అంశంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వారు వ్యాసరచన వకృత్వం, పోస్టర్ మేకింగ్ జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలను ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 10:30 గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు దిగ్విజయంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిబి సిద్దార్థ కళాశాల, విజయ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ వుమెన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పి 4 అనే అంశంపై విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జడ్జిలుగా ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లేటి రమేష్, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ అజయ్ బాబు, డాక్టర్ రాధిక, డాక్టర్ పి ఎల్ అండ్ దాస్ డాక్టర్ భాను ప్రసాద్ వ్యవహరించారు.

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలకు..

# విస్తృత ఏర్పాట్లు





**శ్రీశైలం, మార్చి21(నినాదం న్యూస్):** ఉగాది మహోత్సవాలకు శ్రీశైలంలో విస్తృతంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మార్చి 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఉగాది మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు విశాలమైన తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను వరకు తాత్కాలిక పైప్‌లైన్ ద్వారా మంచినీరు అందజేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఏర్పాట్ల పరిశీలన భాగంగా శుక్రవారం కార్యనిర్వహణాధికారి వారు సంబంధిత ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి కైలాసద్వారం, భీమునికొలను మెట్లమార్గం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా హటకేశ్వరం, సాక్షిగణపతి వద్ద కూడా ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అధికారులందరూ కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లలలో నిమగ్నం కావాలన్నారు.

అనంతరం కార్యనిర్వహణాధికారి వారు కైలాసద్వారం వద్ద కన్నడ స్వచ్ఛంద సేవకులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని పరిశీలించారు. దాతలు నిర్వహిస్తున్న అన్నదానానికి దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అక్కడి అన్నదానానికి దేవస్థానం తరపున పాలు, మజ్జిగను అందజేయాలన్నారు. కాగా అక్కడి అన్నదాన నిర్వహణకు దేవస్థానం చలువపందిళ్లతో పాటు



తాత్కాలిక విద్యుద్దీకరణను కూడా ఏర్పాటు చేసింది. ఇక కైలాసద్వారం వద్ద తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కైలాసద్వారం వద్ద భక్తులు కొబ్బరికాయలను సమర్పించే ప్రదేశములలో తగు పారిశుధ్య ఏర్పాట్లు వుండాలన్నారు. ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారి వారు కాలిబాటతో వచ్చే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. కాలిబాటలోని ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అందరు కూడా ఆయా ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మ వార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పీ మురళీబాలకృష్ణ, ఎం నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బీ మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పీవీ సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ ఇంజనీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పోసానికి గుంటూరు కోర్టు బెయిల్‌మంజూరు

- నేడు విడుదలయ్యే అవకాశం



**గుంటూరు, మార్చి21(నినాదం న్యూస్):** వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ- వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

- పరీక్ష కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ






**విజయవాడ, మార్చి21(నినాదం న్యూస్):** జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# తిరుమల కొండలకు ఆనుకుని నిర్మాణాలు

- గత ప్రభుత్వ ఆదేశాలు రద్దు చేస్తూ ఆదేశాలు

**తిరుపతి, మార్చి 21 (నినాదం న్యూస్):** తిరుమల కొండలకు ఆనుకుని ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. గతంలో ఇచ్చిన పలు అనుమతులను రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు. ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



# నీటి బుగ్గల ద్వారా వేడి నీటి ప్రవాహం

**జియో థర్మల్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి**
**సింగరేణి సర్వే ఆఫ్ ఇండియా సాధించిన ఘనత**







**మణుగూరు మార్చి 21( నినాదం న్యూస్) :** ఎన్నడూ లేని విధంగా సింగరేణి భూగర్భంలో అద్భుతం జరుగుతుంది. సింగరేణి కాలరీస్ 150 ఏళ్ల చరిత్రలో భూగర్భంలో అద్భుతం జరగటం సింగరేణి ఆనందానికి హద్దులు లేకుండా పోతున్నాయి. వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో త్రాగు నీరు, వ్యవసాయ అవసరాల కోసం 2002 సంవత్సరంలో ఓ రైతు బోర్ పంపును తవ్వించాడు. సింగరేణికి అనుబంధంగా ఉన్న ఈ గ్రామంలో భూగర్భం నుంచి నీటి బుగ్గల ద్వారా సలసల కాగే నీరు ప్రవహిస్తుంది. దీంతో పగడేరు గ్రామంలో ప్రజలు ఆశ్చర్యాన్ని గురై తండోపతండాలుగా తరలివచ్చారు. ఇక్కడ జరుగుతున్న వింత సంఘటనలో ఆశ్చర్యానికి గురయ్యారు. దీంతో అప్పటినుంచి సింగరేణి కాలరీస్ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా వారి సహకారంతో జువాలజీకల్ సర్వేలు నిర్వహించారు. భూగర్భంలో చల్లటి నీళ్ల బదులు వేడి నీరు ఉద్భవించడం సర్వే ఆఫ్ ఇండియాని ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత బయోలాజికల్ ఆఫ్ ఇండియా అన్వేషణ ప్రారంభించింది. అసలు భూగర్భం నుంచి నీరు రావటం ఏంటి అనే విషయం పై పూర్తిస్థాయిలో అన్వేషణ ప్రారంభించి శుభవార్తను ప్రకటించింది. వేడి నీరు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చని విషయాన్ని సింగరేణికి నివేదిక ద్వారా వివరించింది. ఆ తర్వాత సింగరేణి సంస్థ ఢిల్లీకి చెందిన శ్రీరామ్ పవర్ ఇండస్ట్రీకి చెందిన సంస్థ పగిడేరు గ్రామంలో 22 కెవి పవర్ స్టేషన్‌ను నిర్మించి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఈ పవర్ స్టేషన్ నుంచి 22 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నట్లు సింగరేణి సంస్థ వెల్లడించింది.

నీటి బుగ్గల ద్వారా వేడి నీరు ప్రవహించడం సింగరేణి సంస్థకు అంది వచ్చిన అవకాశాలు లాగా సద్వినియోగం చేసుకుంటుంది. దేశవ్యాప్తంగా జియో థర్మల్ పవర్ స్టేషన్ ఆరు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో తండ పాణి కేంద్రంగా ఏర్పాటు చేశారు. అలాగే జమ్మూ అండ్ కాశ్మీర్ రాష్ట్రంలో బుగా అండ్ సుమంత్ ప్రాంతంలో, అలాగే హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మణికరణ్ జార□ండ్ రాష్ట్రంలో సూరజ్ కు అలాగే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో మినీ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. పగడేరు గ్రామంలో 122 కెవి మెగావాట్లు జియో థర్మల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్య సంస్థ, ఓఎన్జిసి సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జియో థర్మల్ పవర్ స్టేషన్ పగడేరు ప్రాంతంలో నిర్మించేందుకు అడుగులు వేస్తుంది. సింగరేణి కాలరీస్ సంస్థకు బొగ్గు ఉత్పత్తి తో పాటు భూగర్భ జలాల నుంచి అద్భుతంగా వేడి నీటి ప్రవాహం రావడం సింగరేణి సంస్థకు కలిసి వచ్చే కాలంగా మారింది. పగడేరు ప్రాంతంలో త్రాగునీటి సాగు నీటి అవసరాల కోసం ఎక్కడ బోర్లు తవ్విన వేడి నీరే ప్రవహించడం స్థానికులను ఆశ్చర్యపరుస్తుంది. వేడినీటి బుంగల ద్వారా నీటి ప్రవాహం రావడం సింగరేణి కాలరీస్ సంస్థ బొగ్గు గనుల విస్తరణలో భాగంగా అన్వేషించడం, పూర్తి వివరాలు సర్వే ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీంతో సింగరేణి కాలరీస్ సంస్థ కు బొగ్గు పత్తితో పాటు వేడి నీటి ద్వారా జియో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేయటం సింగరేణి సంస్థకు మరింత లాభదాయకంగా మారనున్నదని సింగరేణి సంస్థ వెల్లడించింది. పగడేరు ప్రాంతంలో ప్రవహిస్తున్న వేడి నీటి ద్వారా జియో థర్మల్ పవర్ స్టేషన్ ను దేశంలోనే అతిపెద్ద పవర్ ప్లాంట్ గా నిర్మించేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముందుకు వచ్చినట్లు సమాచారం. దేశంలోనే అతిపెద్ద జియో థర్మల్ ప్లాంట్‌ను ఈ ప్రాంతంలో నిర్మించేందుకు ఢిల్లీకి చెందిన శ్రీరామ్ పవర్ ప్లాంట్ సంస్థ మరియు ఓఎన్జిసి సంస్థ సింగరేణి యాజమాన్యం ఇప్పటికే చర్చలు జరిపిందని తెలుస్తుంది. ఈ ప్రాంతంలో జియో థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. జియో థర్మల్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో కొన్ని వందల మందికి ఉద్యోగ కల్పన జరిగే అవకాశం ఉన్నట్లు సింగరేణి యాజమాన్య సంస్థ అంచనా వేస్తుంది.

## రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు నిర్వహించాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి,మార్చ్ 20 ( నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు నిర్వహించాలని మాజీ మంత్రి,బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ పిలుపు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. జై బాపు జై భీం జై సంవిధన్ అనే కార్యక్రమం అందరి భవిష్యత్తు కొరకు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ,మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి ,సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్. నుడా చైర్మన్ కేశ వేణు.బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి,ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డౌన్ సిండ్రోమ్ పిల్లల పట్ల చిన్న చూపు చూడొద్దు



**నిజామాబాద్ ప్రతినిధి,మార్చ్ 21 ( నినాదం న్యూస్) :** డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని గర్భ విచ్ఛిత్తి మాత్రమే మార్గమని,డౌన్ సిండ్రోమ్ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ప్రేమ అనురాగాలు,ఎక్కువ శ్రద్ధ పిల్లల పట్ల చూపించినట్లయితే ఆ పిల్లల్లో మార్పు వస్తుందని ఆ పిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి ఆమె కోరారు. జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే ఇద్దరు పిల్లలకు సమానమైన తెలివితేటలు ఉండవని అట్లాగే డౌన్ సిండ్రోమ్ పిల్లలు కొంచెం తెలివి తక్కువగా ఉంటారని వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ,పిల్లల వైద్య నిపుణులు అవినాష్,పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,పిల్లల తల్లిదండ్రులు మానసిక మానసిక వికలాంగ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం : డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు



**ఖమ్మం, మార్చి 21( నినాదం న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరికి యోగ తోనే ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని ఖమ్మం డిప్యూటీ డిఎంహెచ్వో సైదులు అన్నారు. శుక్రవారం ఖమ్మం నగర పరిధిలోని మహిళా ప్రాంగణం లో యోగ పై మహిళా ప్రాంగణం మేనేజర్ విజేత ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న స్టాఫ్ నర్స్ లకు ఒక్కరోజు యోగా ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి.సైదులు మాట్లాడుతూ ప్రతిరోజు మన యొక్క జీవనం యోగతో ప్రారంభం అయినప్పుడు ఆరోగ్యవంతంగా ఉంటామని ఆరోగ్యమే మహా భాగ్యం కాబట్టి యోగా ద్వారా మన యొక్క జీవన విధానాన్ని పెంపొందించుకుటూ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు యోగా ద్వారా జరిగే ప్రయోజనాలు వివరించడం వలన సాధారణ ప్రసవాలు జరిగే శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క స్టాఫ్ నర్స్ యోగ గురించి తెలుసుకోవాలి అని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గర్భిణీగా నమోదు అయినప్పటి నుంచే యోగా గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రతి పీఏస్సీలో సబ్ సెంటర్స్ లో యోగా ట్రైనర్ లను నియమించడం జరిగింది అని తెలియజేస్తూ ఈ యోగ ట్రైనర్స్ వారికి కేటాయించిన సెంటర్స్ లో ప్రతిరోజు యోగ కార్యక్రమాలు అనేది నిర్వహిస్తున్నారు అని చెప్పి తెలియజేశారు కాబట్టి ఈ యొక్క అవకాశాన్ని జిల్లాలో ఉన్న అందరు గర్భిణీ స్త్రీలు మరియు ప్రజలు కూడా ఉపయోగించుకొని మన యొక్క జీవన విధానాన్ని పెంపొందించుకోచ్చు అని తెలియజేయడం జరిగింది. మరియు సాధారణ ప్రసవాలు జరగటం వలన కలిగే ప్రయోజనాల గురించి కూడా వివరించడం జరిగింది. ఆపరేషన్ వద్దు సాధారణ ప్రసంగం ముద్దు అని విధంగా మనందరం కూడా జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీలను యోగా ద్వారా సాధారణ ప్రసవాలు జరిగే విధానాలను ఎక్సర్సైజస్ ను వారికి తెలియజేయాలి అనే ఉద్దేశంతో స్టాఫ్ నర్స్ అందరు కూడా యోగ గురించి అవగాహన కలిగి ఉండాలి ఈరోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.ప్రోగ్రామ్ ఆఫీసర్ రామారావు గారు మాట్లాడుతూ యోగా అనేది మన దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉంటూ ప్రతిరోజు ఒక గంట సమయం మనంఅవకాశం కేటాయించాలని మన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుంది కాబట్టి యోగ యొక్క ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు మనము మన స్టాఫ్ నర్సుల ద్వారా తెలియజేయాలని చెప్పడం జరిగింది.

## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి

**- జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, మార్చి22( నినాదం న్యూస్):** అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 2024-25 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్ప కాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 2024-25 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్,ఎస్బిఐ ఆర్ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టిజిఎం ఆర్ఎం విజయ్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంట రోడ్డు పనులు పరిశీలించిన మాజీ జెడ్పీటీసీ పైడి

- ఎన్నో ఏళ్లుగా రహదారి కోసం గిరిజన కొండారెడ్ల ఎదురుచూపులు
- మంత్రి తుమ్మల చొరవతో తీరానున్న రహదారి కష్టాల
- త్వరగా బ్రిడ్జి రహదారి పనులు పూర్తి చేయాలి



**దమ్మపేట, మార్చి 21(నినాదం న్యూస్):** పుసుకుంటా, కట్కూరు గిరిజనులు గ్రామానికి ఎటువంటి రహదారి వసతులు లేక ఎన్నో సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కొండారెడ్ల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూసుకుంట కట్కూరు గ్రామాలకు ప్రత్యేక చొరవ చూపి పట్టుదలతో 4కోట్ల ఐదు లక్షల వ్యయంతో రహదారి పనులను ప్రారంభించారు. అట్టి రహదారి బ్రిడ్జి పనులను జిల్లా సీనియర్ నాయకులు, తుమ్మల ముఖ్య అనుచరుడు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. బ్రిడ్జి రహదారి పనులలో ఎటువంటి అవకతవకలు లేకుండా నాణ్యమైన మెటీరియల్ తో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నాణ్యతతో పనులు శరవేయంగా జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల కృషితో మొదలైన రహదారి పనులను త్వరి తగతిన పూర్తిచేయాలని ఆయన ఆదేశాల మేరకు అధికారులు శరవేగంతో బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి రానున్న తెలుగు సంవత్సరాది ఉగాది వరకు పూర్తి చేసి పుసుకుంటా, కట్కూరు గ్రామాల కొండారెడ్ల గిరిజనులకు కనుకగా ఇవ్వనున్నారని తెలిపారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో మారుమూల అటవీ ప్రాంత గిరిజన కుటుంబాల అభివృద్ధి కోసం రహదారులే కాకుండా అన్ని విధాల గిరిజనులు అభివృద్ధి చెందాలనే ఆలోచనతో వారి ఆర్థిక ఎదుగుదల కోసం బీటలు బారిన భూములో బోర్లను ఏర్పాటు చేసి వ్యవసాయ భూములుగా మార్చిన ఘనత తుమ్మల నాగేశ్వరరావుకు దక్కుతుందని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు అన్నారు. ఈ క్రమంలోనే పూసుకుంట గ్రామాల గిరిజన పామాయిల్ పంట సాగు చేయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు వారికి కల్పించి గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఆయన ఆశయ సాధన కోసం అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోయల అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ యువజన కాసాని నాగప్రసాద్, యువ నాయకుడు బోల్లికొండ ప్రభాకర్, పాల్గొన్నారు.

# హ్యాపీనెస్ డేను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి

**ఐ డి జె ఎన్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్ ) :** ప్రపంచ మానవ అభివృద్ధిలో భాగంగా సరికొత్తగా నిర్వచించి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం మార్చి 20న ఇంటర్నెషనల్ డే ను నిర్వహించాలని నిర్ణయించిందని ఇంటర్నెషనల్ దళిత జర్నలిస్ట్ నెట్ వర్క్ (ఐ డి జె ఎన్) తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్ అన్నారు. మార్చి 20న భూటాన్ దేశ రాజధాని తీంపులో ఇంటర్నెషనల్ హ్యాపీ నెస్ డే అంతర్జాతీయ సదస్సును హాజరు అయిన సంజీవ్ మాట్లాడుతూ ఈ తరహా సదస్సు లను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోని సదస్సు లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు లో ఐ డి జె ఎన్ రాష్ట్ర కమిటీ నుంచి ప్రతినిధిగా ఈ సదస్సుకు హాజరు అయ్యారు. అసోసియేషన్ ఆఫ్ బుద్ధిస్టు టూరిస్ట్ ఆపరేటర్స్ (ఏబిటిఓ), బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఐ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా యుజిసి మాజీ చైర్మెన్, పద్మశ్రీ ఎస్ కె తోరట్, ఏబిటిఓ అంతర్జాతీయ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య, భూటాన్ పారులోని ఎన్ ఆర్‌సి విద్య సంస్థల అధ్యక్షులు ఖుంజాగ్ దృక్ప, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి మాజీ చైర్మెన్ ప్రొపెసర్ రిక్కా లింబాద్రి, బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు చంద్రబోధి పాటిల్ లు ప్రసంగించారు. ప్రపంచం మానవ అభివృద్ధిని సరికొత్తగా నిర్వచించిన ఐక్యరాజ్య సమితిని ఒప్పించి, ప్రతి సంవత్సరం మార్చి 20వ తేదీన ప్రపంచ హ్యాపీ నెస్ డే ను జరుపుకునే విధంగా కృషి చేసిన భూటాన్ ప్రభుత్వానికి ప్రత్యేకించి అక్కడి ప్రజలకు దక్కుతాయని వక్తలు వ్యాఖ్యనించారు. ప్రాశ్చత్య దేశాలు మానవ అభివృద్ధి కి అనుసరించిన ఆర్థిక విధానలకు భూటాన్ ప్రాతి పాదించిన హ్యాపీనెస్ ఇండెక్స్ భిన్నమైనదని అన్నారు. ఇప్పటి దేశాల ఆదాయాలు మాత్రమే మానవ అభివృద్ధిలో ప్రధాన భాగంగా ఉన్నాయని, కానీ భూటాన్ చెప్పిన హ్యాపీనెస్ ఇండెక్స్ మానవ అభివృద్ధి పర్యవాలను పరిశీలించాలని సూచించదని అభిప్రాయ పడ్డారు. 8 లక్షల జనాభా కలిగిన భూటాన్ దేశం 8 వందల కోట్ల జనాభా కలిగిన ప్రపంచం మానవళికి సంతోషంగా జీవించడం ఎలాగో మార్గదర్శనం చేసిందని కొనియాడారు. బుద్దిస్ట్ పర్యాటక రంగ అభివృద్ధికి, బుద్ధిజం వ్యాప్తికి బుద్దిస్ట్ దేశాలు, సంఘాలతో సమన్వయం చేస్తూ కలిసి కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరం సంతోషంగా ఉండేందుకు కృషి చేయాలని, తమ ప్రాంతంలో తప్పకుండా ఈ హ్యాపీ నెస్ డే సదస్సు లు నిర్వహించాలని సూచించారు. ప్రపంచంలో మొదటి సారి భూటాన్ లో సదస్సు నిర్వహించుకునే అవకాశం కల్పించిన భూటాన్ రాజుకి, ఇక్కడి సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు.



## కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ కార్యకర్తలను గుర్తించాలి



**ఖమ్మం, మార్చి 21( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలో ఉన్న కార్యకర్తలను గుర్తించి వారికి పదులను అందజేయాలని మైనార్టీ నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వల దుర్గాప్రసాద ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని ఎన్ని ఆఫర్లు వచ్చినా మా జెండా ఒకటే కాంగ్రెస్ కష్టకాలంలో తోడున్నం అధికారం కాంగ్రెస్ వచ్చిన తర్వాత మమ్మల్ని గుర్తించాలని చెప్పడం జరిగింది డివిజన్ సాయ్ ఉంచి రాష్ట్ర స్థాయి వరకు గుర్తించాలని చెప్పడం జరిగింది జిల్లా అధ్యక్షులు మమ్మల్ని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్సయ్యద్, ఫరీద్ ఖాద్రి, సయ్యద్ మహమూద్ సయ్యద్ జహీర్స,య్యద్ గౌస్స,య్యద్ ముజాహిద్, అబ్దుల్ ఆహద్మ, హమ్మద్ ఖాదిరుల్ల, షేక్ యాకుబ్, పాషా,షేక్ గౌస్, షేక్ రాజీవ్, పాల్గొన్నారు.

## ఈద్ ఉల్-ఫితర్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : వైరాఏసిపి ఎంఏ రెహమాన్



**వైరా మార్చి 21 (నినాదం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని షేక్ బాబు జాని (ఎసిపిరైటర్) ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఏసీపీ రెహమాన్ పాల్గొని మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో ప్రజలందరూ రంజాన్ పండును ప్రశాంతంగా జరుపుకోవాలని వైరా ఏసిపి రెహమాన్ తెలిపారు. శుక్రవారం వైరా పట్టణంలో షేక్ బాబుజాని( ఏసిపి రైటర్) ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎంఏ రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్ష లను విరమించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏసీపీ సిసి అప్పారావు. వైరా మసీదు కమిటీ సదర్ షేక్ రసూల్, షేక్ మీరా షేక్ మీరా (కొండ) కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్వర్, సయ్యద్ అతావుల్లా, ఫిరోజ్, రహీం ,బషీర్, గౌస్, తదితర ముస్లిం సోదరులు విందులో పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**- తొలి రోజు 59 మంది విద్యార్థుల గైర్హాజర్**
**- ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్) :** పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరిగాయి. జిల్లాలో 22,774 మంది విద్యార్థిని,విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని 59 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. పరీక్షల్లో భాగంగా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు.మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూంల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి.ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా?తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా?లేదా?అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్,డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా,పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు.

## కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకీ పాలాభిషేకం



**వైరా మార్చ్ 21 (నినాదం న్యూస్)** వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున రైతాంగం మొత్తం కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన పై హర్షం వ్యక్తం చేస్తూ ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకుంటూ కేంద్ర ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. నారపనేనిపల్లి గ్రామ రైతాంగానికి రైతు పం డించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ రైతు ఖాతాలో నగదు జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపినారు.అదే విధంగా గత ప్రభుత్వం దశాబ్దాకాలం పరిపాలనలో రైతులను విస్మరించి అనేక బూటకపు మాటలు చెప్పి ఒక్క రైతులనే కాదు అన్ని వర్గాలను మోసం చేసిన పార్టీ టిఆర్ఎస్ అని విమర్శిం చారు. మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మా మంత్రి మండలి మొత్తం అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, శీలం వెంకట రామిరెడ్డి, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి, పమ్మి అశోక్, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీసీ రెడ్డి, గుగులోతు రాము, సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గారపాటి గోపాల రావు, చింతనిప్పు మాధవరావు, మాజీ సర్పంచ్లు శీలం సత్యనా రాయణ రెడ్డి, శీలం సుజాత, మోదుగు తిరుమలి, ఏడుకొండలు, ఏగేసిని సుబ్బ రాజు, లంక సాయిబాబు, రాచ బంటి కృష్ణ, మహేందర్ రెడ్డి, పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, అర్జున్ రెడ్డి, విశ్వ రెడ్డి, దాములూరి సాంబశివరావు, మాడపాటి చంద్రయ్య, వల్లభనేని వాసు, గుడిదా లాలయ్య, సైదులు, బాలకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, ఏసోబు, తడికమళ్ళ తిరుమలి,నాగేషు, విజయరావ్, పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



**మల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం అని మల్లాపూర్ ఎస్సై రాజు అన్నారు. ఇటివల కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలోని మసీద్ లో నూతనంగా పెట్టిన సీసీ కెమెరాలను శుక్రవారం పరిశీలించారు. వారితో పాటు సీసీ కెమెరా నిర్వాహకులు కూన రాకేష్, మొహమ్మద్ ఆఫ్సార్, ముహమ్మద్ తకియొద్దీన్, ముహమ్మద్ అన్వర్, ముహమ్మద్ అమీన్, ముహమ్మద్ జమాల్, ముహమ్మద్ యాసిన్, ముహమ్మద్ అషు, ముహమ్మద్ అమీర్ తదితరులు ఉన్నారు.

# పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

- కేంద్రాల్లోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సీ హెచ్ మహేందర్ జి తో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డిఎంజిసిసి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**చింతపల్లి, మార్చి 21 (నినాదం న్యూస్) :** దేవరకొండ ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైర్ స్టేషన్ అధికారి జే. శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనల ద్వారా సమగ్రంగా వివరించారు. వేసవి ఎండలు ప్రారంభం కావడంతో అగ్ని ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ లలో అగ్ని ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. వేసవి ఎండల కారణంగా ఆర్టీసీ బస్సుల్లో అకస్మాత్తుగా మంటలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. కల్లెబోయిన భద్రయ్యకు రూ.50వేలు, గౌరమ్మకు రూ. 60వేలు, సనప సూర్య నారాయణకు రూ. 25వేలు, పోలేబోయిన సృజనకు రూ. 60వేలు, పూనెం లోకేష్‌కు రూ.60వేల విలువ చేసే చెక్కులను ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్ రంగర బోయిన జగదీశ్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి, అనుమాండ్ల రాజిరెడ్డి , సోషల్ మీడియా మండల ఇంచార్జి గజ్జల రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి భారీగా చేరికలు



**నర్సంపేట, మార్చి 21(నినాదం) :** నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ గారి అధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ నల్లబెల్లి మండలం దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డ్ మెంబెర్ గుంపుల రాజు తో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గంగారాబోయిన సాగర్ ,ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు జక్కుల నర్సింహారములు , నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు నరేష్, భారతీయ జనతా పార్టీలో చేరారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో,నియోజకవర్గంలో ప్రత్యామ్నయం ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాణా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి గారు,బీజేపీ మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి ,బత్తిని కుమారస్వామి ,కక్కెర్ల సమ్మయ్య ,మురికి మనోహర్ ,దొమ్మటి శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు సువెన్ కంపెనీ
# సేవలు అభినందనీయం

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి



**కోదాడ/మునగాల,మార్చి 21(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆద్వర్యంలో షూ,టై, బెల్టు, నోటుబుక్కు,పరీక్ష పాడ్స్ వంటి స్టడీ స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. ఈరోజు మునగాల మండలం నరసింహులగూడెం హైస్కూల్లో సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ వారు ఇచ్చిన స్టడీ స్టేషనరీని ప్రధానోపాధ్యాయులు అనురాధ అధ్యక్షతన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థి చదువులో రాణించడం కోసం సువేన్ కంపెనీ మరియు అక్షర ఫౌండేషన్ విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో లక్ష్య సాధన వైపు పయనించాలని అన్నారు. చదువులు మెరుగైన ప్రతిభ కనబరచడం కోసం ఇలాంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామాల విద్యార్థులను చదువులో వెన్ను తట్టి ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మసిటికల్ కంపెనీ ఇలాంటి సేవలు చేయడం సంతోషకరమని అన్నారు. నరసింహులగుడెం హైస్కూల్ విద్యార్థులకు స్టడీ స్టేషనరీని ఇచ్చినందుకు సువెన్ కంపెనీకి అక్షర ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోళ్ళమూడి రమేష్ బాబు,తూము శ్రీనివాసరావు,మిట్ట గడుపుల ప్రకాశం,ఏలె హరికృష్ణ, బొల్లేద్దు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని
# దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు



**నర్సంపేట, మార్చి 21(నినాదం):** భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికి అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ టీటీడీ తరహాలో వైటిడి ఏర్పాటు చేయడం ప్రత్యేక నిధులు ప్రత్యేక పాలక మండలి ద్వారా దేవాలయ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లోని భక్తులు ప్రజలందరూ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని రాబోయే రోజుల్లో దేశ ప్రజలను ఆకర్షించే స్థాయిలో యాదాద్రి ఉంటుందన్నారు. ఆ దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు అడుగులు వేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,ఉంటారనిఎమ్మెల్యే మాదవరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం బడ్జెట్లో రజకులకు
# ప్రాధాన్యత కల్పించాలి

- రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము



**కోదాడ/అనంతగిరి,మార్చి 21 (నినాదం న్యూస్):** కేటాయింపులను సవరణ చేసి బడ్జెట్లో రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలనలని రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు . మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ-ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ తిరుపతి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీకి ఆయన సూచించారు.

# అటవీ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- ఫారెస్ట్ అధికారి అక్బాల్ అహ్మద్ విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 (నినాదం న్యూస్) :** అటవీ సంపదను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఫారెస్ట్ అధికారులు అక్బాల్ అహ్మద్, రాణి లు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) లో ఎన్ఎస్-ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ, నీటి దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను భారతదేశంలో 33 శాతానికి పెంచాలని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినం నాడు ఒక మొక్క నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు అడవిని పెంచినట్లయితే వర్షాలు బాగా కురుస్తాయని, వర్షాలు కురవడం వల్ల భూగర్భ నీటి లభ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందుతుందని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేశం కూడా ముందుకెళ్లడానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అనుసరించి అటవీ చెట్ల పెంపకం తగ్గిందని, ఇదే కొనసాగితే చివరకు ఆక్సిజన్ సిలిండర్ తో మానవళి మనుగడ ఉంటుందని, అలా కాకుండా ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని కోరారు. జంగమాయపల్లి గ్రామ శివారులో 3600 హెక్టార్లలో చెట్ల పెంపకం జరిగిందని, ఎప్పుడైనా విద్యార్థులు అక్కడికి వెళ్లి సందర్శించాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ మాట్లాడుతూ అటవీ, నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ పొదుపుగా నీటిని వాడుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి సమస్య అధికంగా ఉంటుందని, ఆ పరిస్థితులను అధిగమించి చేదోడు వాదోడుగా సమాజంలో ఇంకో వ్యక్తికి సేవ చేసే గుణం ఉండాలని సూచించారు. అనంతరం అటవీ అధికారులను కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ దాంసింగ్, రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, బి. వెంకట స్వామి, లెక్చరర్స్ సునీత బాయి, స్వప్న, మల్లికార్జున్, రాఘవేంద్ర, నాగలక్ష్మి, మల్లయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## మధు కృష్ణ కుటుంబానికి
# కోటి నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామంలో బహుళజాతి కంపెనీ విత్తనాలు సాగు చేసి నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న లేక మధుకృష్ణ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి ప్రధాన కార్యదర్శి ఎండీ అంజద్ పాషా డిమాండ్ చేశారు. గురువారం మధు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన వారు మొక్క జొన్న పంటను పరిశీలించారు. వారు మాట్లాడుతూ మ ధు కృష్ణ రెండు ఎకరాల భూమి కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్న క్రమంలో బహుళ జాతి కంపెనీ విత్తనాలైన సింగెంటా కంపెనీ విత్తనాలతో పంట సాగు చేయడం వల్ల దిగుబడి రాక ఆత్మ హత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. జన్యు మార్పిడి విత్తనాల వలన రైతుకు దిగుబడి రాక నష్టాల పాలై విత్తన ఏజెంట్ దగ్గరికి వెళ్లి డబ్బులు అడుగుతే సరైన సమాధానం చెప్పక డబ్బులు ఇవ్వమని చెప్పడంతో మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, జన్యు మార్పిడి విత్తనాల వలన చిరుతపల్లి గ్రామంలో ఏడు పశువులు 15 మంది రోగాల బారిన పడ్డారని తెలిపారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి తీర మండలాల్లో సాగుతున్న జెన్యూ మార్పిడి విత్తనాలను సింజంట మాన్సంటో హైటెక్ కావేరి మేయర్ తదితర విత్తన కంపెనీలను సీజేసీ. విత్తన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని, మృతి చెందిన కుటుంబానికి కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు గడ్డం రామకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**మంగపేట, మార్చి 21 ( నినాదం న్యూస్ ) :** పదవ తరగతి వార్షిక పరీక్షలు మంగపేట మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12. 30 గంటల వరకు స్టూడెంట్స్ పరీక్షలు రాశారు. మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న 379 మంది స్టూడెంట్స్ కు గాను శుక్రవారం జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షకు 379 మంది స్టూడెంట్స్ ( వంద శాతం ) హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారిణి ( ఎంఈఓ ) పొదెం మేనక తెలిపారు. మండలంలోని కమలాపురం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 150 మంది, మంగపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 131 మంది, రాజుపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 98 మంది స్టూడెంట్స్ శుక్రవారం జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షకు హాజరు అయినట్లు ఎంఈఓ పొదెం మేనక తెలిపారు. పరీక్షలు రాయడం కోసం వచ్చే స్టూడెంట్స్ కోసం తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయం కల్పించారు. శుక్రవారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

## మెరుగైన రుణ సదుపాయం
## అందించడం అభినదనియం : ఎస్‌బీఐ జీఎం

**కోదాడ,మార్చి 21(నినాదం న్యూస్):** ఖాతాదారులకు మెరుగైన రుణ సదుపాయం అందించడంలో కోదాడ ఎస్బీఐ బ్రాంచ్ మంచి ఫలితం సాధించడం పట్ల ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ జీఎం ప్రకాష్ చంద్ర బారోరా అభినందించారు. పట్టణ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో గల ఎస్బిఐ బ్రాంచ్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఖాతాదారులతో సఖ్యతతో మెలిగి రుణ విభాగంలో అత్యుత్తమ స్థానం సంపాదించినట్లు తెలిపారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రీజనల్ మేనేజర్ ఉపేంద్ర బైకేర్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వంశీ కృష్ణ, నరేష్, సాయి కృష్ణ, లక్ష్మణ్, సూర్య తేజ, శైలజ, సౌజన్య, అపర్ణ, భవాని, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



## సోదరభావాన్ని పెంపొందించేందుకు
# ఇఫ్తార్ విందులు దోహదం

• ఇఫ్తార్ విందులో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ 128 డివిజన్ లో తెలంగాణ స్టేట్ వర్క్ బోర్డ్ చైర్మన్ అజ్మత్ తుల హుస్సేని తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖజూర్ పండ్లు మిఠాయిలు తినిపించి రంజాన్ ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పండుగ రోజా పాటించే వారికి ఎంతో నియమ నిష్ఠలతో మాసాంతం గడపవలసి ఉంటుందన్నారు. ఇఫ్తార్ వేడుకలు సోదర భావం పెంపొందించుటకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ మెంబర్ ముజీబ్ ఖాన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉస్మాన్ అహ్మద్ ఖాన్, ఇంచార్జ్ మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ డిపార్ట్మెంట్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ,రషీద్ బేగ్, రషీద్,కూన రఘుగౌడ్,128 డివిజన్ అధ్యక్షులు పండరి, పల్వార్ రెహమాన్, కుత్బుల్లాపూర్ మైనార్టీ డిపార్ట్మెంట్ సభ్యులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి

• ప్రముఖ సినీనటి కుమారి హనీరోజ్



**మహేశ్వరం, మార్చి 21 (నినాదం న్యూస్):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచు కుని రాణించాలని ప్రముఖ సినీనటి కుమారి హనీ రోజ్ అన్నారు, శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ సాగర్ రోడ్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ స్వర్ణ గిరి కాంచీపురం సిల్క్సను ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల పట్టు శారీస్ డిజైనర్ శారీస్ హ్యాండ్లూమ్ సారీస్ చుడీదార్స్ గాగ్రాస్ వెస్టర్న్ వేర్ ఇండో వెస్టర్న్ వేర్ మెన్స్ కిడ్స్ ఎథిక్స్ వేర్ ప్రత్యేకత ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ మీర్ పేట్ అసోసియేషన్ అధ్యక్షులు నేనావత్ రామ్ లాల్ నాయక్ అన్న గోపాల్ నాయక్ కూతుర్లు మేనేజింగ్ డైరెక్టర్ సునీత, కావ్య శ్రీ,1104 యూనియన్ కోశాధికారి కల్వకుర్తి నేనావత్ బాలు నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామావత్ బన్సీలాల్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, సునీత, వనిత,ఎస్. స్మార్ట్ సూపర్ మార్కెట్ శ్రీను, చారకొండ మండలం కాంగ్రెస్ పార్టీ యువజన జనరల్ సెక్రెటరీ వి. గోపీ నాయక్, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ హనుమంతు నాయక్, సాయి రమేష్ రవి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

• మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చ్ 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజ బాబు, జెజిఎం షాహిన్,ఎచ్ ఆర్ కార్తీక్ తో నిర్వహించిన యూనియన్ పరిచయ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం యూనియన్ నాయకులు, కార్మికులతో కలిసి కూన శ్రీశైలం గౌడ్ ఎచ్ఎంటి కంపెనీని పరిసరాలతో పాటు కంపెనీ మిషనరీ విభాగాలను పర్యవేక్షించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. హెచ్ఎంటి కంపెనీ యాజమాన్యంతో జరిపిన చర్చల్లో కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ కంపెనీ యాజమాన్య సభ్యులు సానుకూలంగా స్పందించి,కార్మికుల సమస్యలు సత్వరగా పరిష్కారించడానికి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. దశాబ్దాల కాలం కంపెనీ అభివృద్ధి కోసం పనిచేసిన కార్మికులు ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం వారికి కంపెనీ నుండి రావలసిన రిటైర్మెంట్ బకాయిలన్నీ వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కూన శ్రీశైలం గౌడ్ వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్,రతన్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహా చారి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు,ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల సహకారంతో..
# ఓటర్ల నమోదు సవరణలు

• కలెక్టర్ గౌతమ్




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి21(నినాదం న్యూస్):** ఎన్నికల సమయంలోనే కాకుండా క్రమం తప్పకుండా సమావేశమై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకొని భారత ఎన్నికల కమీషన్ కు పంపుతామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ కు అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో జనాభా పెరుగుతున్నందున ఓటర్లు కూడా పెరగడం జరుగుతుందని అందుకనుగుణంగా బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. సరళీకృత ఓటరు జాబితాలను అవసరమైన మేరకు ఎప్పటికపప్పుడు మార్పులు, చేర్పులు చేస్తూ అట్టి మార్పుల వివరాలను ను బిఎల్ ఎలు ఓటర్లకు తెలియజేయాలని తెలిపారు. సాధారణ అభ్యర్థనలు ఏమైన ఉంటే కమీషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. బూతులను షిఫ్టు చేయడం కష్టమని, అవసరమైన మేరకు కొత్త పోలింగ్ బూతులను కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఒకే కుటుంబ సభ్యులు వేరు వేరు బూతులలో ఓటరు నమోదు ఉన్నట్లయితే వారు ఫామ్ -8 లో బూతు మార్పుకు అప్లై చేసుకోవచ్చని సూచించారు. పార్టీ ప్రతినిధుల సూచనల మేరకు తండాలలో పరిశీలించి అవసరమైన చోట కొత్త బూతులను ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఇవన్ని చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాకారం అందించాలని పార్టీల ప్రతినిధులను జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే తప్పనిసరిగా క్లియర్ చేసుకొవాలని పార్టీ ప్రతినిధులకు కలెక్టరు సూచించారు. ఏవైనా సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు దేశ భవిష్యత్‌కు..
# ఆదర్శంగా నిలవాలి

• తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్డ్‌మోడల్
• తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
• ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాలలో వైభవంగా స్నాతకోత్సవ వేడుకలు

**జవహర్‌నగర్, మార్చి 21( నినాదం న్యూస్):** దంత వైద్యం సున్నితమైందని మనిషి ఆకారానికి కొత్త అందాన్ని ఇస్తుందని నూతన టెక్నాలజీతోనే యువ డాక్టర్లు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం వైభవంగా స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై మాట్లాడుతూ మనిషి శరీరంలో ఎక్కడైనా ఆపరేషన్ చేయవచ్చు కానీ దంతాలకు ఆపరేషన్ చేయడం అతి ముఖ్యమైందని అలాంటి దంత వైద్య విద్య అభ్యసించడం అదృష్టమని తెలంగాణ వైద్యరంగంలో కొత్త పుంతలు తొక్కుతుందని అన్నారు. దంత విద్య గౌరవప్రదమైన విద్య అని, పురాతన కాలం నుండి ఈ విద్య కు ఎంతో విశిష్టమైన స్థానం ఏర్పడిందని, పూర్వపు కాలం నుండి ఋషులు, వైద్యులు, దంత విద్యకు ప్రాముఖ్యతనిచ్చారని, పూర్వకాలంలో ఆయుర్వేద విధానం ద్వారా దంతాలకు చికిత్స చేసే వారిని తెలిపారు. దంతాలు బాగుంటేనే మాట్లాడం తినడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంత వైద్య డాక్టర్లకు అవార్డులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ దంత కళాశాల ఆధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పంచాయతీలకు నిధులు నిల్లు
# కార్యదర్శుల జేబులకు చిల్లు

• ఏడాది కాలం నుండి నిధులు అందడం లేదు
• అప్పుల పాలవుతున్నామంటూ ఆవేదనలు
• సర్పంచ్‌లు లేకపోవడమే ప్రధాన కారణం




**కొడంగల్, మార్చి 20 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ లలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసిపోయి ఏడాది గడిచిపోయింది. సర్పంచ్ లు లేకపోవడంతో గ్రామపంచాయతీ లకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామాల్లో నిరంతరం కొనసాగించాల్సిన తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల నిర్వహన, పారిశుధ్య పనులకు ఉపయోగించాల్సిన ట్రాక్టర్ మెయింటనెన్స్, బ్లీచింగ్ పౌడర్ వాడకం,నర్సరీల పెంచడం వంటి రకరకాల పనులు మాత్రం కొనసాగించాల్సిందే. వీటిభారమంతా ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శుల పై పడడంతో పంచాయతీ కార్యదర్శులకు లితడిసి మోపడయ్యిందిలి అన్నచందంగా మారింది. ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తుంది. అప్పటి నుండి ఇప్పటి వరకు 14 నెలల కాలంలో ప్రభుత్వం నుంచి కేవలం ఒకేఒక్క నెలలో మాత్రం నిధులు ఇచ్చింది కానీ మిగతా13 నెలలుగా పంచాయతీ అధికారులే భరిస్తూ వస్తున్నట్లు వారు వాపోతున్నారు.

**అప్పులు తెచ్చి పంచాయతీకి పెడుతున్నాం..**

గ్రామ పారిశుద్ధ్య పనుల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం ఇంటింటికి తిరిగి చెత్తను తీసుకెళ్ళడానికి ట్రాక్టర్ కి వాడాల్సిన డీజిల్ కి నెలకు పంచాయతీ ని బట్టి రూపాయలు ఆరువేల నుంచి పదివేల వరకు ప్రతినెలా పంచాయతీ కార్యదర్శులు భరిస్తూ వస్తున్నారు. దీంతోపాటు గ్రామాల్లో వీధిలైట్లు,తాగునీటి మోటార్ రిపేరింగ్స్, నర్సరీల నిర్వహణ, వంటి తదితర పనులకు ఒక్కోపంచాయతీ కార్యదర్శి ఏడాది కాలంలో సుమారుగా రూపాయలు యాభైవేల నుంచి లక్ష రూపాయల వరకు అప్పులు చేసి, మిత్తులు కడుతున్నట్లు వారు వాపోతున్నారు. 2024 ఫిబ్రవరి నుండి రాష్ట్ర

**పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే మేలు..**

పంచాయతీ ఎన్నికలు నిర్వహించి, నూతన సర్పంచ్ లు వస్తే బాగుంటుందని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.సర్పంచ్ లు లేకపోవడంతో గ్రామాభివృద్ధి కి రావాల్సిన నెలనెలా నిధులు 13 నెలలుగా ఆగిపోయాయని,నిధులు ఆగిపోవడంతో భారమంతా తమపై పడిందని, ఒక్కో పంచాయతీ కార్యదర్శి యాభైవేల రూపాయల నుండి లక్ష రూపాలకు పైగా గ్రామాభివృద్ధి కి అప్పులు చేసి పెడుతున్నామనీ, ఇంకెన్నాళ్ళు భరిస్తామని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## పీడీఎస్‌యూ నాయకుల అక్రమ అరెస్టులను..
# తీవ్రంగా ఖండిస్తున్నాం



**చేవెళ్ల, మార్చి 21(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి స్వల్ప నిధులు కేటాయింపును నిరసిస్తూ శుక్రవారం పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ఇచ్చిన పిలుపు పిలుపులో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు పిడిఎస్ యు నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పిడిఎస్యు చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి న్యాలట అశోక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తన మేనిఫెస్టోలో విద్యారంగనికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని నేడు కేవలం 7.7% నిధులు మాత్రమే కేటాయించి విద్యా వ్యవస్థని కుంటుపరుస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ ని సవరించి విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు పంబలి ప్రభాస్ ఉన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల కోసమే..



• అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్

**జిన్నారం/ పటాన్ చెరు మార్చి 21 (నినాదం న్యూస్):** అమీన్‌పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాలు అవకాశం కల్పించిన ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటానని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ అన్నారు. గురువారం అమీన్ పూర్ మున్సిపాలిటీ 12వ వార్డులోని ఏషియన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీవాసులు ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నరసింహ గౌడ్ కు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ... కాలనీ ప్రజల మౌలిక వసతుల కోసం వారి సమస్యలే లక్ష్యంగా నిరంతరం పనిచేశానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 11 వార్డ్ కౌన్సిలర్ ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరియు ఏషియన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

• కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 21 (నినాదం న్యూస్):** అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడలోని ఎస్.కె. బృందావన్ బ్యాంకెట్ హాల్ లో వసుధ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు సమాజంలో ప్రతి రంగంలో ముందుకు వెళ్లాలి, తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. మహిళల ఎదుగుదలకు అనుకూలమైన విధానాలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.



## ఉచిత దంత వైద్య శిబిరాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ మల్లారెడ్డి దంత వైద్య కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న ఉచిత దంత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్, పోచమ్మ బస్తి లో మల్లారెడ్డి డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత దంత వైద్య శిబిరంలో ప్రారంభించి శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న వారికి కావలసిన మందులను ఆయన అందజేశారు. అనంతరం విజయరామిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదల నివసించే ప్రాంతాలలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు సహకరించాలని మల్లారెడ్డి దంత వైద్య కళాశాల యాజమాన్యం కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, బాలయ్య బస్తి అధ్యక్షులు నగేష్, చిన్న, రవికిరణ్, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

• కొలను హనుమంత రెడ్డిని కోరిన నేతలు



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు గాదే వినోద్, పార్టీ ముఖ్య నేతలు కొలను హనుమంత రెడ్డిని కలిసి సమస్యలు వివరించారు. పార్టీ నేతలు సూచించిన సమస్యలపై కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ ల అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిచాలని చరవాణి ద్వారా సూచించారు .ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాదె వినోద్, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, కుత్బుల్లాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**కొడంగల్, మార్చి 21 (నినాదం న్యూస్):** మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6వ, 7వ, 8వ తరగతులలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కె.నగేష్ తెలిపారు.దీనికి సంబంధించిన దరఖాస్తు ఈనెల 31వ తేదీ వరకు www.mjptg-bcwreis.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుందనీ, దీనికి సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 15 నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారనీ, ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలనీ అన్నారు.

## రజకులకు దేశమంతా
# ఒకే రిజర్వేషన్ వర్తింపజేయాలి

• రజకుల సమస్యలపై మండలిలో చర్చించాలని మల్లన్నను కోరిన కొలిపాక లక్ష్మణ్



**జవహర్‌నగర్, మార్చి 21 (నినాదం న్యూస్):** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని మండలలో మాట్లాడాలని తీన్మార్ మల్లన్న కోరిన రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ క్యూ న్యూస్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన రజక రిజర్వేషన్ సమితి తెలంగాణ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా తీన్మార్ మల్లన్న కలుసుకొని మెమరాండం అందజేశారు. అనంతరం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ తెలంగాణలో రజకులు బాగా వెనుకబడి ఉన్నారని ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే కుల వృత్తి చేసే రజకులకు విభిన్న రిజర్వేషన్లు ఉండడం రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అసమానతలు ఏర్పడుతున్నాయని దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి తెలంగాణ రాష్ట్రంలోని రజకులకు న్యాయం చేసే విధంగా శాసనమండలిలో రజకుల తరఫున గళం విప్పాలని తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం సమర్పించిన కొలిపాక లక్ష్మణ్ తదితరులు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చాగంటి వెంకటేష్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, కాప్రా మండల అధ్యక్షులు పలాస సాయికుమార్, పోచంపల్లి మండల అధ్యక్షులు అమనగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, మార్చి 21(నినాదం న్యూస్): నిరంతర సాధన తో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధుని కరించారు. క్రీడా పాఠశాలలో యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు. ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



కరీంనగర్, మార్చి 21 (నినాదం న్యూస్) : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అవినీతి, అక్రమాలను అరికట్టాలని సీపీ ని కోరారు. కరీంనగర్ ను నేర రహిత జిల్లా గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సీపీ కి విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమిషనర్ ను కలసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి జి. కిరణ్, నాయకులు ఎల్ సురేష్ లు ఉన్నారు.

## సందడిగా అల్ఫోర్స్ భగత్ నగర్ వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్, మార్చి 21(నినాదం న్యూస్) : విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ప్రముఖ గ్రంధకర్త కెప్టెన్.డా.బి. మధుసుధన్ రెడ్డి , విశ్రాంత ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మైదానంలో ఫ్లిక్కర్ పేరుతో నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాల భగత్నగర్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం పంపిణీ

- నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా
- పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్



జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు నగదు బియ్యం పంపిణీ చేశారు కోరపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ పరశురాములు గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వాహకులు మృతుడి కుటుంబానికి శుక్రవారం రోజున 5000 ఐదు వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు అదేవిధంగా గ్రామానికి చెందిన గుండారపు ధనలక్ష్మి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటానని భరోసా కల్పించారు రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ గిరవేన రాజయ్య యాదవ్ బిక్షపతి యాదవ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

- ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకర్



జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్) : ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించు కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎండి జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మోడెపు శ్రీకర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పురపాలక సంఘం కమిషనర్ కేంసారపు సమ్మయ్య, శ్రీరామ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీరామ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ శిబిరానికి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కార్మికులతో పాటు హుజురాబాద్ లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవసరాలున్న ఉదయం 10 గంటల లోపే ముగించుకోవాలన్నారు. ఎండాకాలంలో నీళ్లతోపాటు వివిధ రకాల పండ్ల రసాలను తీసుకుంటే మంచిదని అన్నారు. నేటి సమాజంలో చాలామంది దయాబెటిస్తో బాధపడుతున్నారని, షుగర్ వ్యాధి గ్రస్తులు రమేష్ తప్పకుండా షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవాలని అన్నారు. షుగర్ లెవెల్స్ అధికంగా పెరిగితే చాలా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, ప్రతి నెలకోసారి షుగర్ పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, శ్రీరామ ఆస్పత్రి యాజమాన్యం నంబి భరణి కుమార్, ముష్కే శ్రీనివాస్, పూరి, ఆసుపత్రి సిబ్బంది సతీష్, తిరుపతి, సునీత, ఐశ్వర్య, అంజలి, శిరీష, సంధ్య, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకుస్ పల్లి, రెడ్డిపల్లి-2 సెంటర్‌లలో ఫ్రీ స్కూల్ మేళ



జమ్మికుంట, మార్చి 21.(నినాదం న్యూస్) : వీణవంక మండలం లోని అంకుస్ పల్లి, రెడ్డిపల్లి –2 అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం ఫ్రీ స్కూల్ మేళ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీచర్లు సరిత, వినోద లు మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్య వంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నా యని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్‌లో చర్మ, కాస్మొటిక్ వైద్య సేవలు ప్రారంభం

- ప్రారంభించిన రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని



కరీంనగర్, మార్చి21(నినాదం న్యూస్) : స్థానిక రెనే హాస్పిటల్లో హైదరాబాద్ కి చెందిన డా. రీతూ రావు, చర్మ, కాస్మొటిక్ వైద్య సేవల విభాగాన్ని సీనియర్ ఇన్ఫర్టిలిటీ వైద్యురాలు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు చాలా మంది ఎదుర్కొంటున్న కాస్మొటిక్, చర్మ సమస్యలకు హైదరాబాద్ కి వెళ్ళాల్సి వస్తుంది. ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యాన్ని అందరికీ అందుబాటు లోకి తక్కువ ఖర్చులో అందించే విధంగా సామాన్యునికి కూడా అసమాన వైద్యం అన్న రెనే హాస్పిటల్ ఉద్దేశ్యంలో భాగంగా హైదరాబాద్ కి చెందిన డా.రీతూ రావు వైద్య సేవలు ఈ మన హాస్పిటల్లో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సదవకాశాన్ని ఉమ్మడి తెలంగాణా ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. కాస్మో డర్మటాలజిస్ట్ డా.రీతూ రావు మాట్లాడుతూ, నేడు ఎంతో మంది చిన్న వయసులోనే కాస్మొటిక్ సమస్యలు అంటే జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం, పలు రకాల చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వారు హైదరాబాద్ లాంటి పట్టణాలకు వచ్చి వైద్యం చేయించుకునే సమయం స్థోమత లేని కారణంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన ఆడబిడ్డగా తను ఇక్కడి ప్రజలకు కాస్మొటిక్ వైద్య సేవలు అందించాలి అన్న సంకల్పంతో ప్రతి నెల నాల్గవ శుక్రవారం స్థానిక రెనే హాస్పిటల్ లో అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫాగ్సీ అధ్యక్షురాలు, సీనియర్ స్త్రీల వైద్య నిపుణురాలు డా.స్వీతీ అనూప్ రావు గారు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ జనరల్ సర్జన్ డా.అనూప్ రావు, తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డా.బి. ఎన్.రావు, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ సబ్జెక్టు పవన్ ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- మనిషిని మనిషి లాగా ఉండనివ్వదు మూఢనమ్మకం
- మనిషిని మూర్ఖంగా మారుస్తుంది మూఢ నమ్మకం
- మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి
- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు






జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్) : విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు గారి సారథ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర?ంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది అలాగే వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమములోడిప్యూటీ డాక్టర్ చందు గారు, ఎంపీడీఓ బీమేష్ గారు, జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి గారు, డాక్టర్ రాజేష్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు, సౌందర్య, హైమావతి, మనోవికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం

- ఉత్సాహంతో పరీక్ష రాసిన విద్యార్థులు
- మండల విద్యాధికారి మంతెన హేమలత



జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్) : పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కాగా మొదటి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసినట్లు మండల విద్యాధికారి మంతెన హేమలత తెలిపారు. జమ్మికుంట మండల కేంద్రంలో ఆరు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 1048 విద్యార్థులకు 1046 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఇందులో ఒక అమ్మాయి ఇటీవల మృతి చెందగా అమ్మాయి వ్యక్తిగత కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని ఆమె పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసినట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు బయలుదేరే ముందు విద్యార్థులు విజయ సంకేతం చూపుతూ సంతోషంతో బయలుదేరారు ఇదే ఉత్సాహంతో పది పరీక్షలను ప్రశాంతంగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేటాయింపులు తెలుసుకొని మాట్లాడాలి


- నాలుగుసార్లు గెలిచి ఏం లాభం
- బడ్జెట్ కాపీలు చదివి మాట్లాడాలి
- గంగులకు కాంగ్రెస్ నేత పురుమల్ల సూచన



కరీంనగర్, మార్చి 21(నినాదం న్యూస్) : వరుసగా నాలుగుసార్లు గెలిచానని గొప్పలు చెప్పుకోవడం కాదు .బడ్జెట్ లో ఏ జిల్లాకు ఎన్ని నిధులు కేటాయిస్తారో తెలుసుకున్న తర్వాత స్పందించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్ పై కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన విమర్శలను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తిప్పికొడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మరుసటి రోజు సెలవు దినం బడ్జెట్ కాపీలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవడానికేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో రాష్ట్రం అవినీతిమయంగా మారిందన్న విషయం మరిచిపోవద్దన్నారు. అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిధులను కేటాయించారని అన్నారు. బడ్జెట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించారని.. కావాలంటే మరోసారి చదువుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2685 కోట్ల కేటాయించారని... శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ఫ్లడ్ కెనాల్ కు రూ.548 కోట్లు కేటాయించారని.. ఉమ్మడి జిల్లాకు సంబంధించినవి కావా అని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కింద 101 కోట్లు కేటాయించారని... శాతవాహన యూనివర్సిటీకి 5 కోట్లు కేటాయించారని.. ఇవి కరీంనగర్ పరిధిలో లేవా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసేందుకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ప్రపంచంలోనే అద్భుత ప్రాజెక్టు కట్టామని గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ నాయకుల అవినీతి వల్లే కాళేశ్వరం నిరుపయోగంగా మారిందన్నారు.

## గోదాం యజమానుల కాంట్రాక్టర్ల శ్రమ దోపిడిపై లేబర్ కమిషనర్‌కి ఫిర్యాదు

- రాష్ట్రమంతటా ఒకే పనికి ఒకే వేతనం కల్పించాలి
- హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాజ్యం



జమ్మికుంట, మార్చి 21(నినాదం న్యూస్) : తెలంగాణ లో హమాలి సంఘం కార్మికులను శ్రమదోపిడికి యజమానులు కాంట్రాక్టర్లు గురి చేస్తున్నారని పనికి తగ్గ వేతనం అందిం చడం లేదని హైదరాబాద్ లోని లేబర్ కార్యాలయంలో అడిష నల్ లేబర్ కమిషనర్ గంగా ధర్ కి మెమోరాండం అందిం చిన అమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రా జ్యం.. ఈ సామ్రాజ్యం మాట్లా డుతూ హమాలి కార్మికులను కాంట్రాక్టర్లు, గోదాం యజమా నులు అష్ట కష్టాలకు గురి చేస్తున్నారో వివరించారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ సమక్షంలో కాంట్రాక్టర్లకు,గోదాం యజమానులకు కలిపి ప్రభుత్వ అధికారులు ఉండేలా ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరగా దానికి వారు సానుకూలంగా స్పందించి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ల కు ఆదేశాలిస్తానని హామీ ఇచ్చారని సామ్రాజ్యం తెలిపారు.. అనంతరం కనీస వేతన సలహా మండలి చైర్మన్, సెక్రటరీ కి కూడా బోర్డు మీటింగ్ ల సమయంలో హమాలీ కార్మికుల విషయమై చర్చించి రాష్ట్రమంతటా ఒకే రకమైన పనికి ఒకే బరువైన బస్తాకు కామన్ రేట్ నిర్ణయించవలసినదిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం కార్మికులు పాల్గొన్నారు..

## నాగంపేటలో పట్టపగలే చోరీ

- అర్థ తులం బంగారం రూ.20 వేల నగదు అపహరణ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



జమ్మికుంట, మార్చి 21 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో శుక్రవారం పట్టపగలు తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగినట్లు బాధితుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్నట్లు సీఐ వరగంటి రవి తెలి పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాగం పేట నుండి రాచపల్లి కి వెళ్లే దారిలో శివాలయం దగ్గర ఉంటున్న దార రవి అనే వ్యక్తి ఇంట్లో శుక్రవారం పట్టపగలు ఇంటి తాళం ధ్వంసం చేసి బీరువాను తెరిచి 20 వేల రూపాయల నగదు సుమారు అర్థ తులం బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఇంటికి తాళం వేసి తమ వ్యవసాయ పనుల నిమిత్తం ధారా రవి కుటుంబ సభ్యులు వెళ్లి మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి ఈ చోరీ జరిగినట్లు బాధితులు గుర్తించి 100కు డయల్ చేయగా పోలీసులు వచ్చి విచారణ జరిపినట్లు తెలిసింది.

## చామన్‌పల్లిలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం


- కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఆపరేషన్, చికిత్స చేసేలా చర్యలు
- ప్రజలు వినియోగించుకోవాలని కోరిన మెడిసిటీ యాజమాన్యం

కరీంనగర్, మార్చి 21(నినాదం న్యూస్) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున చామన్ పల్లిలో మెడిసిటీ హాస్పిటల్ 'ఉచిత మెగా వైద్య శిబిరం' నిర్వహిస్తోంది. చామన్ పల్లిలోని గండె రామారావు కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటలకు ఈ వైద్య శిబిరాన్ని బండి సంజయ్ ప్రారంభిస్తారు. సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిబిరంలో జనరల్ సర్జన్స్, ఈఎన్టీ, నేత్ర వైద్యులు, గైనకాలజిస్ట్, స్కిన్ స్పెషలిస్టులు హాజరవుతారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరం ఉన్న వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో ఆపరేషన్, చికిత్స అవసరమైన వారికి ప్రత్యేక బస్సుల్లో మేడ్చల్ లోని మెడిసిటీ ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ నిర్వహిస్తారు. రోగులకు అవసరమైన భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామని మెడిసిటీ యాజమాన్యం పేర్కొంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, ఆధార్ కార్డులను వెంట తీసుకుని రావాలని కోరారు.

నినాదం అవని 10
శనివారం, మార్చి 22, 2025

# తాటి ముంజ... భలే మజా

- వేసవి తాపానికి ఉపశమనం
- మార్కెట్లోకి వస్తున్న తాటి ముంజలు
- ఆరోగ్యానికి ఎంతో మేలు



తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతయ్.. వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.. ఈ మండే ఎండలో చల్లని ముంజలు తింటే ఆ మజానే వేరు.. వేసవి తాపానికి ఉపశమనం.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్లోకి వచ్చేశాయ్.. నగరాలు, పట్టణాల్లో రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు.



*వేసవిలో వచ్చే తాటిముంజలు ఎంతో ప్రత్యేకమైనవి. వీటిని పిల్లలు, పెద్దలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. అయితే, ఈ తాటి ముంజలు ఆరోగ్యానికి మంచివా? చెడ్డవా? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.. తాటిముంజలు వీటిని ఐస్ ఆపిల్ అని కూడా అంటారు. ఇది వేసవి కాలంలో లభించే ఒక పండు. దీనిని వేసవి సూపర్ ఫుడ్ అని అంటారు. ఈ తాటి ముంజలు బయటి నుండి కొబ్బరిలా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటాయి. మండే వేసవిలో మన ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రకృతి ప్రసాదించిన వాటిల్లో తాటి ముంజలు చాలా ప్రత్యేకమైనవి. పిల్లలు, పెద్దలు వయసుతో సంబంధం లేకుండా వీటిని అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. ఇవి కల్తీలేనివి అలాగే స్వచ్ఛమైనవి. మండుటెండల నుండి ఈ తాటి ముంజలు మంచి ఉపశమనం కలిగిస్తాయి. వేసవి సెలవలకు పల్లెటూర్లు వెళ్లేవారు ఖచ్చితంగా వీటిని లాగిస్తారు. వీటిని ఎంత తిన్నా ఇంకా తినాలి అనే ఫీలింగ్ కలుగుతుంది.*

సమ్మర్ వచ్చేసింది. వేడి దాటిని తట్టుకునేందుకు ఎన్నో ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ సీజన్‌లో పండ్లు, పళ్ల రసాలు ఎక్కువగా తీసుకుంటే బాడీ డీహైడ్రేట్ అవ్వకుండా ఉంటుంది. పండ్లలో కూడా ముఖ్యంగా పుచ్చకాయ, ఖర్బూజ వంటివి ఎక్కువ నీటి శాతంతో పాటు ప్రొటీన్లను కలిగి ఉంటాయి. అయితే వీటన్నింటికి కంటే మానవ శరీరానికి ఎక్కువ మేలు చేసేవి తాటి ముంజలు. కేవలం వేసవిలో మాత్రమే ఇవి విరివిగా లభిస్తాయి. గ్రామాల్లో తాటిచెట్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ ముంజలు విరివిగా దొరుకుతుంటాయి. సిటీల్లో మాత్రం భారీ రేటు పెట్టి కొనుగోలు చేయాల్సిందే...

### తాటిముంజల ఆరోగ్య ప్రయోజనాలు

తాటి ముంజల్లో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మీరు వీటిని తిన్న వెంటనే మీ శరీరం వెంటనే హైడ్రేట్ అవుతుంది. మీ కడుపు చల్లబడుతుంది. తాటి ముంజలు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. వీటిలో నీటిశాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి. సమ్మర్‌లో డీహైడ్రేషన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఈ పండు ఎంతగానో సహాయపడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

తాటి ముంజల్లో పొటాషియం సమృద్ధిగా ఉండడం వలన గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తాయి.

### లివర్ సంబంధిత సమస్యలను..

వేసవిలో తాటిముంజలను రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల లివర్ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. వీటిని తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది.

### రొమ్ము క్యాన్సర్ అవకాశాలను..

వేసవిలో వీటిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తాటిముంజలు నివారిస్తాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను కూడా బాగా తగ్గిస్తాయి.

### కడుపు సమస్యలకు మేలు:

వేసవి కాలంలో తాటిముంజలు మీ కడుపును ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇది తక్షణమే మీ కడుపుకు చల్లదనాన్ని అందిస్తుంది. దీన్ని తినడం వల్ల మీ జీర్ణవ్యవస్థ బలపడుతుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

### రోగనిరోధక శక్తిని పెంచుతుంది:

బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కారణంగా ప్రజలు చాలా త్వరగా అంటు వ్యాధులకు గురవుతారు. కాబట్టి, మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు విటమిన్ సి అధికంగా ఉండే ఈ తాటిముంజలను తినవచ్చు.

### జీవక్రియను పెంచుతుంది:

బలహీనమైన జీవక్రియ కారణంగా, ప్రజలు అధిక బరువు పెరుగుతారు. అలాగే ఊబకాయానికి గురవుతారు. అయితే, ఫైబర్ అధికంగా ఉండే ఈ పండును తీసుకోవడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. అలాగే, దీన్ని తినడం వల్ల మీకు ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు.

### మధుమేహంలో ప్రయోజనకరం:

మధుమేహ రోగులకు తాటిముంజలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది చక్కెరను నియంత్రిస్తుంది.

### చర్మ ఆరోగ్యానికి..

తాటి ముంజల గుజ్జును ముఖానికి పైపూతలా వేసుకుంటే చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సినంత తేమను అందిస్తుంది. వేసవిలో చెమటకాయల్ని నివారిస్తుంది. అలాగే ముఖంపై ఏర్పడే మచ్చలను తగ్గిస్తుంది.



### ఎన్నో పోషక విలువలు :

తాటి ముంజల్లో విటమిన్లు విరివిగా ఉంటాయి. విటమిన్ ఏ అధిక శాతంలో ఉంటుంది. విటమన్ బి, సి, జింక్, ఐరన్, పాస్పరస్, పొటాషియం వంటి విలువైన పోషకాలు ఉంటాయి. 100గ్రాముల ముంజెల్లో 43 కేలరీలు ఉంటాయి శరీరంలోని వ్యర్థాలన్నింటిని కూడా ముంజలు బయటకు పంపే స్తాయి. మలబద్దకాన్ని తరమికొడతాయి. జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. శరీరాన్ని చల్లపరిచే గుణం ఉంటుంది. మొటిమలు తగ్గించడానికి, అజీర్తి, ఎసిడిటీ సమస్యలు నిర్మూలనలో కూడా ముంజలు చాలా హెల్ప్ చేస్తాయి. గర్భిణులకు మంచి బలాన్ని ఇస్తాయి. చాలామంది ముంజ లకు చుట్టూ ఉండే పొట్టు తీసి తింటా రు. వాస్తవానికి ఆ పొట్టుతోనే ఎక్కువ ఉపయోగాలున్నాయని ఆరోగ్య నిపు ణులు చెప్తున్నారు. బరువును అదు పులో ఉంచుకోవాలనుకునే వారికి తాటి ముంజెలు చక్కని ఫలహారం మూడు తాటి ముంజెలు తిన్నట్లయితే, ఒక కొబ్బరిబొండాన్ని తాగినంత ఫలితం

## ఇది ఉసిరి కాయ కాదు..

# ఆరోగ్యపు సిరిసంపద...!



ఉసిరి కాయంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదేమో...ఎందుకంటే ఉసిరికాయతో రకరకాల వంటలు, ఊరగాయలు తయారుచేస్తారు. అంతే కాదండోయో ఇందులో ఉండే ఆరోగ్యప్రయోజనాలు తెలుసుకుంటే మీకు ఆశ్చర్యం కలగక మానదు. ఉసిరికాయను ఇంగ్లీష్ లో అంటారు. దీని పేరులాగే ఇవి తినడానికి కూడా పుల్లగా, వగరుగా ఉంటాయి. ఆకు పచ్చగా ఉండే వీటిలో ఔషధ గుణాలు కూడా మెండుగా ఉంటాయి. ఈ ఉసిరికాయలో విటమిన్ సి, మరియు విటమిన్ ఐ పుష్కలంగా ఉంటుంది. ఉసిరి కాయలను, గింజలను, ఆకులను, పూలను, వేళ్ళను, బెరడును ఆయుర్వేద ఔషధాలలో వాడతారు. అందుకే మన పూర్వికులు ఎపటినుంచో వీటి గురించి చెపుతూనే వున్నారు. అందుకే దీన్ని ప్రకతి ప్రసాధించిన వరం అంటుంటారు. ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యనైనా అద్భుతంగా నివారించే గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఎక్కువుగా ఉండే పదార్ధం ఈ ఉసిరికాయ. ఈ ఒక్క ఉసిరి కాయ రెండు నారింజ పండ్లతో సమానం. ఉసిరికాయ జ్యూస్ వల్ల చెప్పలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ జ్యూస్ ను ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఒకే మోతాదులో తీసుకోవడం వల్ల నిజమైన ప్రయోజనాలేంటో మనకు తెలుస్తాయి. మరి ఆ ప్రయోజనాలు మీరు కూడా ఒక సారి తెలుసుకోండి.. ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోండి....

ఆస్మా మరియు బ్రోన్కైటిస్: ప్రతి రోజూ ఆమ్ల(ఉసిరి)జ్యూస్ లో తేనె కలిపి రెండు సార్లు సేవించడం వల్ల ఆస్మా మరియు బ్రోన్కైటిస్ వంటి సమస్యలను నివారిస్తుంది.

అందానికి: అందానికి: దీనిలో అద్భుతమైన యాంటి ఆక్సిడెంట్స్ ఉండటం వల్ల వృద్ధాప్యంను దరిచేరనివ్వదు. తేనెతో కలపి ఆమ్లా జ్యూస్ ను త్రాగడం వల్ల ముఖం ఎల్లప్పుడు తాజాగా మెరుస్తుంటుంది.

బరువు నియంత్రణకు: బరువు నియంత్రణకు: ఉసిరి తీనటం వలన శరీరంలోని అదనపు కొవ్వును కరిగించుకోవచ్చు, అలాగే నిధానంగా బరువు కూడా తగ్గించుకోవచ్చు.

మూత్రనాళ సమస్యలు/మూత్రాశయ మంటను తగ్గిస్తుంది: మూత్రనాళ సమస్యలు/మూత్రాశయ మంటను తగ్గిస్తుంది: ఉసిరి జ్యూస్ ను ప్రతి రోజూ తీసుకోవడం వల్ల యూరినరి ప్రొబ్లెమ్స్ తగ్గించటంలో బాగా సహకరిస్తుంది. ఇంకా యూరినర్ బర్నింగ్ ను కూడా తగ్గిస్తుంది.

డీహైడ్రేషన్: వేసవి కాలంలో ఉసిరికాయ జ్యూస్ త్రాగడం వల్ల, శరీరాన్ని చల్లగా ఉంచి చర్మాన్నికి కావల్సినంత తేమనందిస్తుంది. మెత్తానికి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది.

రుతుక్రమసమస్యలు: ఉసిరికాయ తినటం లేదా ఆమ్లా జ్యూసును త్రాగడం వల్ల ఆడవాళ్ళలో ఉండే నెలసరి సమస్యలు తగ్గుతాయి.

మలబద్దకాన్ని: ఉసిరికాయ జ్యూస్ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల పేగు కదలికలను క్రమబద్ద చేసి దీర్ఘకాల మలబద్దకం నియంత్రిస్తుంది.

రక్తకణాలు మరియు రక్తం శుభ్రతకు: రక్తకణాలు మరియు రక్తం శుభ్రతకు: ఉసిరిరసం మరియు తేనే కలిపి తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఉసిరితినటం వల్ల రక్త హీనత నుంచి కూడా రక్షించుకోవచ్చు.

కళ్ళ ఆరోగ్యానికి: కళ్ళ ఆరోగ్యానికి: ఉసిరికాయలను తిన్నవారిలో కంటి చూపు సమస్యలు ఉండవు. ఆమ్లా జ్యూసును రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల ఐసైట్ బాగా మెరుగుపడుతుంది.

మొటిమల నివారణకు: ఆమ్లా జ్యూస్ చర్మసమస్యలను పోగొట్టడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ముఖంలో ఏర్పడ్డ మొటిమలని, మచ్చలని తగ్గిస్తుంది.

## మార్కెట్



# సుజుకీ వ్యాగన్-ఆర్ కన్నా తక్కువ ధరకు ఎలక్ట్రిక్ కారు..

భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకుపోతున్నాయి. వాటి ప్రతికూలతలు ఎలా ఉన్నా.. సేల్స్ మాత్రం తగ్గడం లేదు. దీంతో భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్ దే అన్న ఉద్దేశంతో కంపెనీలు పెద్ద ఎత్తున వాహనాలు లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు కూడా ఉంటున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విషయానికి వస్తే ఎంజీ బ్రాండ్ నుంచి వచ్చిన కామెట్ కు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. చిన్న కారు అయినప్పటికీ అందులోని ఫీచర్లు కొనుగోలుదారులకు ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కొత్త మోడల్ ను భారతీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2025 ఎంజీ కామెట్ ఈవీ లేదా కామెట్ బ్లాక్ స్టార్మ్ పేరిట లాంచ్ చేసింది. ఈ సిటీ కార్ ను మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా, అనువైనదిగా పరిచయం చేసింది. దీని ప్రారంభ ధర రూ. 4.99లక్షలుగా పేర్కొంది. బ్యాటరీ సర్వీస్ ఆప్షన్ ధర కిలోమీటర్ కు రూ. 2.5కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. ఈ కారు మెరుగైన ఇంటీరియర్ డిజైన్, అప్ గ్రేడెడ్ టెక్నాలజీ, అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లతో వస్తోంది. ఈ కారును మీరు రూ. 11,000లను చెల్లించి ఎంజీ డీలర్స్ వద్ద బుక్ చేసుకోవచ్చు. 2025 ఎంజీ కామెట్ ఈవీ బ్యాటరీ సామర్థ్యం కామెట్ బ్లాక్ స్టార్మ్ ఐదు వేరియంట్లలో కంపెనీ లాంచ్ చేసింది. ఎగ్జిక్యూటివ్, ఎగ్జైట్, ఎగ్జైట్ ఫాస్ట్ చార్జ్, ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ చార్జ్ పేరిట ఐదు మోడళ్లు తీసుకొచ్చింది. ఎగ్జైట్, ఎగ్జైట్ ఫాస్ట్ చార్జ్ వేరియంట్లలో సేఫ్టీ కోసం రియర్ పార్కింగ్ కెమెరా, పవర్ ఫోల్డింగ్ ఓఆర్వీఎంను యాడ్ చేశారు. ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ చార్జ్ వేరియంట్లలో ని క్యాబిన్ లో ప్రీమియం లెదరేట్ సీట్లు, 4 స్పీకర్ ఆడియో సిస్టమ్ ఇచ్చారు. ఫాస్ట్ చార్జింగ్ వెర్షన్లలో 17.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఇది సింగిల్ చార్జ్ పై 230 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

ఎంజీ కామెట్ బ్లాక్ స్టార్మ్ ఫీచర్లు.. ఈ కారు డార్క్ క్రోమ్ సాయంతో స్టేరీ బ్లాక్ ఎక్స్ టీరియర్ ను కలిగి ఉంటుంది. బ్లాక్ బ్యాడ్జెస్, లోపల రెడ్ యాక్సెంట్స్ ఇచ్చారు. క్యాబిన్ లో 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ ఫోటైన్ మెంట్ సిస్టమ్, 10.25 అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ ప్లే, ఎలక్ట్రానికల్లీ అడ్జస్టబుల్ ఓఆర్వీఎంలు, 4 స్పీకర్ల ఆడియో సిస్టమ్ ఉంటుంది. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ బేస్ మోడల్ వ్యాగన్ ఆర్ ఎల్ ఎక్స్ఐ ధర న్యూఢిల్లీలో రూ. 5.64లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అదే సమయంలో టాప్ వేరియంట్ వ్యాగన్ ఆర్ జెడ్ ఎక్స్ఐ ప్లస్ ఏటీ డ్యూయల్ టోన్ ధర రూ. 7.47లక్షల నుంచి ప్రారంభవుతుంది. ఇవి ఎక్స్ షోరూం ధరలు. కాగా ఈ ధరలను ఎంజీ కామెట్ తో పోల్చితే.. ఎంజీ కామెట్ ఈవీ ప్రారంభ ధర రూ. 4.99లక్షలు(ఎక్స్ షోరూం నుంచి) హై ఎండ్ వేరియంట్ ధర రూ. 9.67లక్షలు( ఎక్స్ షోరూం)గా ఉంటుంది.

# బలపడుతున్న రూపాయి



డబ్బు ప్రపంచాన్ని శాసిస్తోందన్నది అక్షర సత్యం. ఒక్కో దేశానికి ఒక్కో కరెన్సీ ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది. మన దేశానికి రూపాయి.. అమెరికాకు డాలర్, రష్యాకు రూబుల్, బ్రిటన్‌కు పౌండ్ వంటివి ఆయా దేశాలకు ప్రధాన కరెన్సీ లుగా ఉన్నాయి. వివిధ దేశాల కరెన్సీలతో పోల్చి చూసినప్పుడు ఒక్కో దేశపు కరెన్సీకి ఒక్కో విలువ ఉంటుంది. సాధారణంగా ప్రపంచ మార్కెట్లకు పెద్దన్న అమెరికాయే కాబట్టి డాలర్‌తో పోల్చి ఆయా దేశాల కరెన్సీ ల విలువను నిర్ధారిస్తూ ఉంటారు. గత కొంతకాలంగా నేల చూపులు చూస్తున్న మన రూపాయి బలపడుతోంది. ఏకంగా రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. గత వారం రోజులుగా ట్రేడింగ్ స్థిరమైన పెరుగుదలను చూపడం ద్వారా రూపాయి రెండు సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకుంది. మెల్ల మెల్లగా డాలర్ గోడ కూలిపోతుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.1.23 పెరిగింది. దీని అర్థం రూపాయి దాదాపు ఒకటిన్నర శాతం పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఈ ఏడాది ఫిబ్రవరి 10న రూపాయి జీవితకాల కనిష్ట స్థాయి 87.94కి చేరుకుంది. అప్పటి నుండి, ఇది రూ. 1.94 రికవరీని చూసింది. అంటే 2.20 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. జనవరి నెలలో డాలర్ ఇండెక్స్ 110 స్థాయికి పడిపోయింది. ఇందులో ఇప్పటివరకు 5 నుండి 6 శాతం క్షీణత కనిపించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో పదునైన పెరుగుదల, తాజాగా విదేశీ మూలధన ప్రవాహం కారణంగా శుక్రవారం(మార్చి 21) వరుసగా ఆరో సెషన్‌లో రూపాయి విలువ 36 పైసలు పెరిగింది. US డాలర్‌తో పోలిస్తే 86 వద్ద ముగిసింది. ఇంటర్‌బ్యాంక్ విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూపాయి 86.26 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత రోజు ట్రేడింగ్‌లో గరిష్టంగా 85.93 కనిష్టంగా 86.30కి చేరుకుంది. సెషన్ ముగింపులో, డాలర్‌తో పోలిస్తే రూపాయి 86 వద్ద ముగిసింది. ఇది మునుపటి ముగింపు కంటే 36 పైసలు పెరిగింది. గురువారం(మార్చి 20) నాడు రూపాయి దాదాపు స్థిరంగా ఉండి 86.36 వద్ద ముగిసింది. ఇది US డాలర్‌తో పోలిస్తే కేవలం 1 పైసా పెరిగింది. రూపాయి విలువ 123 పైసలు పెరగడం ఇది వరుసగా ఆరో సెషన్. దేశీయ స్టాక్ మార్కెట్లలో బలం, ఎఫ్ఐఐల కొత్త పెట్టుబడుల కారణంగా రూపాయి పెరుగుతుందని ఆశిస్తున్నామని ప్రముఖ విశ్లేషకులు అన్నారు. అయితే, ముడి చమురు ధరలలో సానుకూల పెరుగుదల ఈ పదునైన పెరుగుదలను అరికట్టవచ్చు. స్పాట్ ధర 85.80 నుండి 86.25 పరిధిలో ఉంటుందని అంచనా. ఇంతలో, ఆరు కరెన్సీల బుట్టతో గ్రీన్‌బ్యాక్ బలాన్ని కొలిచే డాలర్ ఇండెక్స్ 0.19 శాతం పెరిగి 104.04 వద్ద ట్రేడవుతోంది. మరోవైపు గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 0.29 శాతం తగ్గి 71.79 డాలర్లకు చేరుకుంది. దేశీయ స్టాక్ మార్కెట్లో, 30-షేర్ల BSE సెన్సెక్స్ 557.45 పాయింట్లతో 0.73 శాతం పెరిగి 76,905.51 పాయింట్ల వద్ద ముగియగా, నిఫ్టీ 159.75 పాయింట్లు 0.69 శాతం పెరిగి 23,350.40 పాయింట్ల వద్ద ముగిసింది. ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FII) గురువారం నికరంగా రూ.3,239.14 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. దీంతో స్టాక్ మార్కెట్లు జోరు కనబరుస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింగిల్ చార్జ్ పై 261 కి.మీ



ఎలక్ట్రిక్ స్కూటర్లకు మన దేశీయ మార్కెట్లో డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ ఇంజిన్ లతో పోల్చితే అత్యాధునిక సాంకేతికత సాయంతో, అదనపు ఫీచర్లను జోడించి ఎలక్ట్రిక్ స్కూటర్లను డిజైన్ చేసి మార్కెట్లోకి తీసుకొస్తుండటంతో వాటిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు క్యూ కడుతున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల లాంచ్ అయిన ఓ హైపర్ మోడర్న్ ఎలక్ట్రిక్ స్కూటర్. అల్ట్రా వయోలెట్ కంపెనీ నుంచి వచ్చిన టెస్సారెక్ట్ అనే ఎలక్ట్రిక్ స్కూటర్ ప్రీ బుకింగ్స్ లో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ స్కూటర్ ను పరిచయం చేసిన రెండు వారాల సమయంలో ఏకంగా 50,000 యూనిట్లు బుక్ అవడం కొత్త రికార్డని పరిశీలకులు చెబుతున్నారు. మన దేశీయ మార్కెట్లో టాప్ టెక్ ఫీచర్లు కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లకు ఉన్న డిమాండ్ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో అల్ట్రా వయోలెట్ టెస్సారెక్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ గురించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. అల్ట్రావయోలెట్ టెస్సారెక్ట్ ప్రారంభ ఆఫర్.. అల్ట్రావయోలెట్ టెస్సారెక్ట్ ఈ నెలలోనే మన దేశంలో లాంచ్ అయ్యింది. ఈ స్కూటర్ ప్రారంభ ఆఫర్ గా మొదటి 10,000 కస్టమర్లకు ఈ స్కూటర్ ను రూ. 1.20లక్షలకే అందిస్తామని పేర్కొంది. దీంతో బజ్ క్రియేటైంది. దీంతో కేవలం 48 గంటల్లోనే 20,000 బుకింగ్స్ సాధించింది. దీంతో కంపెనీ ఈ ప్రారంభ ఆఫర్ ను మొదటి 50,000 కస్టమర్లకు ఇదే ధరకు అందిస్తామని పేర్కొన్నారు.

సింగిల్ చార్జ్ పై 261 కిలోమీటర్లు..

టెస్సారెక్ట్ స్కూటర్ కు అల్ట్రావయోలెట్ మూడు బ్యాటరీ ఆప్షన్లను అందిస్తోంది. అందులో చిన్న ప్యాక్ 3.5కేడబ్ల్యూహెచ్ యూనిట్. ఇది సింగిల్ చార్జ్ పై 162 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. తర్వాత యూనిట్ 5కేడబ్ల్యూహెచ్ ఉంటుంది. దీని రేంజ్ 220కిలోమీటర్లు. టాప్ ఎండ్ వేరియంట్ 6కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వస్తుంది. దీని రేంజ్ ఏకంగా 261కిలోమీటర్లు ఉంటుంది. ఈ స్కూటర్లో అడ్వాన్స్‌డ్ ఫీచర్లు ఉన్నాయి. ముఖ్యంగా రైడర్ కు అదనపు వెసులుబాటు కల్పిస్తూ, సేఫ్టీకి అధిక ప్రాధన్యం ఇస్తోంది. ఇంటిగ్రేటెడ్ రాడార్, బ్లైండ్ స్పాట్ డిటెక్షన్, ఓవర్ టేకింగ్ అసిస్ట్, లేన్ చేంజ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. అంతేకాక ఈ స్కూటర్లో రియల్ టైం కొలిషన్ అలర్ట్ కూడా ఉంటుంది. ఇది బండి క్రాష్ అవడాన్ని నిరోధించేందుకు ఉపయోగ పడుతుంది. అంతేకాక దీనిలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా బ్యాటరీ రీ చార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ. 1.20లక్షలు(ఎక్స్ షోరూం)గా ఉన్నప్పటికీ అసలు ధర రూ. 1.45లక్షలు. కాగా దీనిని మీరు బుక్ చేసుకోవాలనుకుంటే రూ. 999 టోకెన్ అమౌంట్ చెల్లించి ప్రీ బుక్ చేసుకోవచ్చు. ఈ స్కూటర్ డెలివరీలు వచ్చే ఏడాది నుంచి ప్రారంభవుతాయని కంపెనీ పేర్కొంది.

# వరుసగా ఐదో రోజూ లాభాలే

## 77 వేలు దాటిన సెన్సెక్స్..




భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు రికవరీ బాట పట్టాయి. ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు లాభాలను ఆర్జిస్తున్నాయి. వరుసగా ఐదో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. గురువారం ముగింపు (76, 348)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 200 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా ఎనర్జీ, ఫైనాన్సియల్, ఆటో స్టాక్స్ బాగా లాభపడ్డాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 77 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 557 పాయింట్ల లాభంతో 76, 905 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 159 పాయింట్ల లాభంతో 23, 350 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో మనప్పురం ఫైనాన్స్, బీఎస్ఈ లిమిటెడ్, హింద్ పెట్రో, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. జిందాల్ స్టెయిన్‌లెస్, వోల్టాస్, నాల్కో, సీజీ పవర్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 706 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 530 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.97 గా ఉంది.

# ఒప్పో ఎఫ్29 సిరీస్ ఫోన్లు : ప్రారంభ ధర రూ.23,999

చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో..దేశీయ మార్కెట్లోకి మరో సిరీస్ ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎఫ్29 సిరీస్‌లో భాగంగా రెండు మాడళ్లను ప్రవేశపెట్టింది. వీటిలో రూ.23,999 ధర కలిగిన ఒప్పో ఎఫ్29 ఫోన్ ఈ నెల 27 నుంచి అందుబాటులోకి రానుండగా, రూ.27,999 విలువైన ఎఫ్29 ప్రో మాడల్ ఏప్రిల్ 1 నుంచి మార్కెట్లో విడుదలకానున్నది. ఐపీ66, ఐపీ68, ఐపీ68 ప్రమాణాలకు తగ్గట్టుగా రూపొందించిన ఈ ఫోన్ నీటిలో పడిన.. దుమ్ములో ఎంతసేపైన ఉన్నా, అధిక వేడిలో ఉంచినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 6500 ఎంఏహెచ్ బ్యాటరీ కలిగిన ఈ ఫోన్ రివర్స్ చార్జింగ్ సదుపాయం కూడా వున్నది. ఒప్పో ఎఫ్29 సిరీస్ ఫోన్ల ఫీచర్లు 6.7 అంగుళాల క్వాడ్-కర్వ్డ్ ఆమోలెడ్ డిస్‌ప్లేతో తీర్చిదిద్దింది. కంట్రోల్ ఆపరేటింగ్ సిస్టమ్15, మీడియా టెక్ డిమెన్‌సిటీ 7300 ఎనర్జీ చిప్‌సెట్, స్నాప్‌డ్రాగన్ 6 జెన్‌తో పనిచేయనున్నది. 50 మెగా పిక్సెల్ కెమెరా, 2 మెగాపిక్సెల్ కెమెరాతోపాటు సెల్ఫీ కోసం 16 మెగాపిక్సెల్ కెమెరాతో తయారుచేసింది. ఎఫ్29 ప్రో మాడల్ రూ.27,999 మొదలు కొని రూ.31,999 గరిష్ఠ స్థాయిలో లభించనున్నది. వీటిలో 8జీబీ+128జీబీ, 8జీబీ+256 జీబీ, 12జీబీ+256 జీబీ సామర్థ్యంతో రూపొందించింది. 8జీబీ+128జీబీ, 8జీబీ+256జీబీ మెమొరీతో లభించనున్న ఎఫ్29 మాడల్ రూ.23,999 నుంచి రూ.25, 999 ధరల శ్రేణిలో లభించనున్నది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, ఒప్పో ఈ-స్టోర్‌తోపాటు అతి పెద్ద రిటైల్ అవుట్‌లెట్లలో ఏప్రిల్ 1 నుంచి అందుబాటులోకి రానున్నది. పలు బ్యాంకు కార్డులపై ఆఫర్లు ఎస్బీఐ కార్డు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీఎఫ్‌సీ బ్యాంకుల కార్డులతో కొనుగోలు చేసిన వారికి 10 శాత వరకు ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్ ఆఫర్ అలాగే ఆరు నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్, ఎనిమిది నెలల వరకు జీరో డౌన్‌పేమెంట్ స్కీం కూడా..



# బడ్జెట్‌లో మంథనికి మొండిచేయి

- అప్పు పుట్టట్లేదని పరువు తీస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- 5 నెలలైనా కాళేశ్వరం నిర్వాసితులకు పరిహారమేది
- ఇసుక దందా కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును ఆగం చేసిండ్లు
- ఎన్ని ఆటంకాలు ఎదురైన పేదోళ్ల కోసమే మా పోరాటం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని మార్చి 21 (నినాదం న్యూస్):** అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం మంత్రి శ్రీధర్‌బాబుకు కల్పించిన మంథని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఆయన మొండి చేయి చూపించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కుటుంబం, బంధువులు లేని మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల కుటుంబానికి 40 ఏండ్లు అవకాశం కల్పించారని, ఈనాటి మంత్రికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన మంథని నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్కరూపాయి కేటాయించకపోగా ఈప్రాంత ప్రజలకు మంత్రిగా చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని మాట ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం, అనేక ఔషదమూలికలు లభించే రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని మెడికల్ కళాశాల తీసుకువస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగా సీఎం రేవంత్‌రెడ్డి తన నియోకవర్గానికి మెడికల్‌కళాశాల తీసుకువెళ్లాడే కానీ ఆయన పక్కనే కూర్చుండే మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి మెడికల్‌కళాశాలను మంజూరీచేయించలేక పోయారని ఎద్దేవా చేశారు. పోతారం లిఫ్ట్ అయితే ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందుతుందనే ఆలోచనతో ఆనాడు సింగరేణి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఆనాడు ప్రతిపాదనలు కూడా చేశామని ఆయనగుర్తు చేశారు. కానీ మంత్రిగా పోతారం లిఫ్ట్ గురించి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరంను ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి హోదాలో మాట్లాడి ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేయకపోగా ఒక్క ఎకరం భూమి కూడా సేకరణ చేయలేదన్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టును కావాలనే బదనాం చేసి నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పక్కనే ఉండే మంత్రి వంత పాడకుండా ఈ ప్రాంత రైతుల గురించి ఆలోచన చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు ఎడారిగా మారేది కాదన్నారు. కేవలం ఇసుక దందాను కొనసాగించుకోవడానికే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు సేఫ్ అని ప్రకటించారని, అయితే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎవరి మాటలు నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి స్వయంగా తమకు అప్పు పుట్టడం లేదని, తమను ఎవరూ నమ్మడం లేదంటూ మాట్లాడిన తీరు రాష్ట్ర పరువు పోయిందని ఆయన అన్నారు. అంతేకాకుండా అసెంబ్లీ సాక్షిగా మీడియాపై అక్కసు వెల్లబోసుకున్న ముఖ్యమంత్రి బట్టలూడదీసి కొడుతానని మాట్లాడుతుంటే మంథనిలోమాత్రం మంత్రి ప్రెస్‌క్లబ్‌లను ఏర్పాటు చేయిస్తున్నాడని, దేశంలో ప్రెస్‌క్లబ్‌లకు పార్టీలను అంటగట్టిన చరిత్ర మంత్రికే దక్కిందన్నారు. మనలోమనకు వైషమ్యాలు పెంచి దాన్ని వాడుకుని గొప్పగా వర్ధల్లాలనే చూస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక్క కుటుంబానికి ఇన్నేండ్ల అవకాశం కల్పిస్తే కనీసం ప్రజల కోసం ఏదైనా చేయాలనే ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. రెండుసార్లు మంత్రిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మంథని ప్రాంత అభివృద్ధికి ఒక్కరూపాయి కేటాయించకపోవడం ఈ ప్రాంత ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాలోచిత విధానాలతో గోదావరి, మానేరు తీర ప్రాంతాల్లోని పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజల పక్షానే ఉంటూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం మంథని పట్టణంలోని రాజాగృహ లో మంథని నియోజకవర్గంలోని అన్ని మండల నాయకులతో 23న కరీంనగర్ లో జరిగే భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి సమావేశం గురించి నాయకులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు దిశా నిర్దేశం చేశారు....

## షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు



**మంథని టౌన్ మార్చి 21 (నినాదం న్యూస్) :** రామగుండం సి.పి ఆదేశాల మేరకు శుక్రవారం మంథని పట్టణంలోని అలోక్ హై స్కూల్ లో విద్యార్థులకు షీ టీమ్స్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత ,ఆన్లైన్ మోసాలపై , యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో ,కాలేజీల వద్ద షీ టీం ను నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ , ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మంథని మార్చి 21 (నినాదం న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం వేకువ జామున ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి రాజంను పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేశ్ తెలిపారు. అనుమతి లేకుండా మట్టి, ఇసుక రవాణా చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను, మట్టి రవాణా చేస్తే చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని మార్చి 21(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన రాజేశం అనారోగ్యంతో బాధపడుతుం డగా వైద్య చికిత్సకు సంబంధించి 50,000 వేలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు. రాజేశం నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 50 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్ప త్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరా బాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## బెట్టింగ్ యాప్‌ల యువకుడు బలి

**- ఆర్థిక ఒత్తిడితో ఆత్మహత్య - 10 లక్షలకు పైగా లాస్**




**గోదావరిఖని మార్చి 21 (నినాదం న్యూస్) :** బెట్టింగ్‌కు గోదావరిఖనిలో ప్రైవేటు ఉద్యోగం చేసే యువకుడు బలి అయ్యారు. వివరాల్లోనికి వెళ్తే మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన సాయి తేజ (25) బెట్టింగ్ యాప్ ల మోసానికి బలై సుమారు పది లక్షల పైగా పోగొట్టుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్నయానికి ప్రయత్నించిన సాయి తేజ శుక్రవారం రాత్రి మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్తో అప్పుల పాలై కుటుంబాలు రోడ్డు మీదికి వస్తుండగా.. కొందరు అప్పులు తీర్చే మార్గాలు తెలియక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అనేది జగమెరిగిన సత్యం. ఏది ఏమైనా ఈజీ మనీ ప్రాణాలు సైతం తీస్తుంది అనేది ఆత్మహత్యలను చూసిన ప్రతి ఒక్కరూ కళ్ళు తెరుచుకోవాలి అని పోలీసు అధికారులు, స్వచ్ఛంద సేవకులు, మేధావులు తెలియజేస్తున్న అంశం.

## గాలివాన బీభత్సం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి21(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ మండలాలలో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా గాలి రావడంతో కౌటాల, కాగజ్నగర్ పట్టణాలలో చెట్లు విరిగిపడ్డాయి. గాలికి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఇళ్ల మీది రేకులు ఎగిరిపోయాయి. చేన్లో ఆరబోసిన మిర్చి పంటలు తడిసి ముద్దయ్యాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని పోచమ్మగుడి ముందు ఉన్న సుమారు 150 సంవత్సరాల వట వృక్షం బారీ ఈదురుగాలులతో నేలకొరిగింది. ఎవ్వరికీ ప్రమాదం జరగకపోవడంతో కాలనీవాసులు ఊపిరి తీసుకున్నారు. కౌటాల, బెజ్జూర్, సిర్పూర్, చింతలమానేపల్లి, కాగజ్నగర్ మండలాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల భారీ వృక్షాలు రహదారి మీద విరిగిపడడంతో వాహనాల రాకపోకులకు అంతరాయం ఏర్పడింది.



## దుర్భాషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**మంథని మార్చి 21( నినాదం న్యూస్):** దుర్భాషలాడిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవో సురేష్, మంథని సీఐ రాజు లను కలసి తీర్థాల కొమురయ్య శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ముత్తారం తాసిల్దార్ కార్యాలయం ముందు అధికార పార్టీ నాయకుడు మద్దెల రాజయ్య ఇష్టం వచ్చిన రీతిలో తనను దుర్భాషలాడారని, చంపుతా అని బెదిరించారని వెంటనే అతనిపైన, గత కొన్ని నెలలుగా ఇబ్బంది పెడుతున్న ఆర్ఐ శ్రీధర్ పైన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురయ్య ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి, మార్చి21(నినాదం) :** గురువారం శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో బీకాం,బీఎస్సీ మరియు బీబీఏ విభాగం నుండి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. కుడిది స్వర్ణ శీల 9.2, పొన్నం అక్షయ 9.06,ఎల్లంకి వైష్ణవి 9.0,పులిపాక సంతోషిని 9.18,సమీనా 9.06,తలారి సహస్ర 9.0,జాపతి అక్షయ 9.0, సందన వేణి మనీషా 9.0, కల్ల పెల్లి అక్షిత 9.0 ఎస్జిపిఏ, 8.0 పైగా ఎస్జీపిఏ 72 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందిస్తూ ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్ లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- అదనపు కలెక్టర్ డీ.వేణు
- తొలి రోజు 99.87 శాతం మంది విద్యార్థులు హాజరు
- 10వ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ



**పెద్దపల్లి, మార్చి21 (నినాదం) :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలంలోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను,అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను,జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని,మొత్తం 99.87 హాజరు శాతం ఉందని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### పది పరీక్షలకు 100 శాతం

## హాజరైన విద్యార్థులు

**- మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**



**మంథని టౌన్ మార్చి 21 (న్యూస్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మంథని పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంథని మండల కేంద్రంలోని గురుకుల సంక్షేమ బాలుర పాఠశాలలో ,చైతన్య పురి కాలనీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలలో 257 మంది విద్యార్థులకు 257 మంది విద్యార్థులు, జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 197 మంది విద్యార్థులకు 197 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

- 5వేలమందితో భగవద్గీత పఠనం చారిత్రాత్మక ఘట్టం
- సనాతన ధర్మప్రచార సమితి అధ్యక్షులు శ్రీనివాస్



**పెద్దపల్లి, మార్చి21(నినాదం) :** సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథని శ్రీనివాస్ అన్నారు. మార్చి 23న మంథని కేంద్రంలో 5 వేల మందితో భగవద్గీతా పారాయణం నిర్వహణలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భగవద్గీతను నిత్యం చదవడం వల్ల వ్యక్తి జీవనవిధానంలో మంచి మార్పు జరుగుతుందన్నారు. భగవద్గీత గొప్ప తనాన్ని గ్రహించిన అనేకమంది విదేశీయులు శ్రీక్రిష్ణతత్వాన్ని గ్రహిస్తున్నట్లు వివరించారు. 9నెలల అంతరిక్ష్య యాత్ర అనంతరం భూమికి చేరుకున్న సునితా విలియం తనవెంట వినాయకుడి ప్రతిమతో పాటు భగవద్గీతను తీసుకెళ్ళినట్లు పేర్కొనడం మామూలు విషయం కాదన్నారు. ప్రతీ హిందువు తన జీవితంలో భగవద్గీతను చదవడంతో పాటు, తమతమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా మంథనిలో తలపెట్టిన మహా భగవద్గీత పారాయణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పారాయణ కార్యక్రమంలో సాధు సంతులు,ప్రవచనకారులు, హిందూధర్మ ప్రచార స్వామీజీలు పాల్గొననున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భగవద్గీత కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సనాతన ధర్మప్రచార సమితి ప్రతినిధులు పుప్పాల విక్రమసింహారావు,క్రిష్ణమూర్తి,బండారి సురేష్ కుమార్,కొండమనేని అశోక్, ఆవుల రాజేష్,మంథని క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిదా

- అవార్డు గ్రహీతకు అంగరంగ వైభవంగా సన్మానం
- కరోనా కష్టకాలం సేవలు ప్రశంసనీయమని కితాబు
- సేవలను ఆకాశానికి ఎత్తిన అధికారులు, ఉద్యోగులు



**గోదావరిఖని మార్చి 21 ( నినాదం న్యూస్) :** బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా అయినది. ఈ మధ్యకాలంలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ స్వీకరించిన సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు, బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను ఆకాశానికి ఎత్తి మరీ ప్రశంసించారు. కరోనా కష్టకాలంలో ఇంటి సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్పసేవకు తార్కానమని కొనియాడారు. రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో శ్రీవాణి విద్యార్థుల విజయకేతనం

- అభినందించిన కళాశాల అధినేత రేకులపల్లి శశాంక





**సుల్తానాబాద్, మార్చి 21(నినాదం న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలి తాలలో శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అ త్యుత్తమ ఫలితాలు సాధించారు. డిగ్రీ 5వ సెమిస్ట ర్ బీఎస్సీ, ఎంపీసీ ఎస్ విభాగంలో 9.0 తో మని షా, బీఎస్సీ బి జెడ్ సి విభాగంలో అక్షయ 8.76, బీకాం కంప్యూటర్ విభాగంలో 8.69 తో నోముల భావ,డిగ్రీ మూడవ సెమిస్టర్ లో బీకాం కంప్యూట ర్ విభాగంలో 8.47 తో గొడుగు జ్ఞానేశ్వరి, బీఎస్సీ బి జెడ్ సి భాగంలో 8.28 తో పి. వైష్ణవి , బీఎస్సీ ఎంపీ సీఎస్ ఈ విభాగంలో 7.88 తో దేశెట్టి వర్షిత, డిగ్రీ మొదటి సెమిస్టర్ లో బీకాం కంప్యూ టర్ విభాగంలో 8.65 తో కలువల రంజిత్ కుమార్, బీఎస్సీ బీ జెర్సీ భాగంలో 7.73 తో మంద.సాత్వి క, బీఎస్సీ ఎంపీసీఎస్ విభాగంలో 7.33 తో చి క్కుడు లావణ్య ప్రథమస్థానంలో నిలిచారు. ప్రథ మ స్థానంలో నిలిచిన విద్యార్థులను సుల్తానాబా ద్ మండల కేంద్రంలోని శ్రీవాణి కళాశాలలో అధి నేత రేకులపల్లి శశాంక విద్యార్థులను అభినందిం చి, మాట్లాడుతూ.విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధం గా చదువుతూ మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగా లని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాల సాని శ్రీనివాస్అధ్యాపక బృందంవిద్యార్థిని,విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత : ఆస్టల్ శ్రీకాంత్



**సుల్తానాబాద్, మార్చి 21(నినాదం న్యూస్):** మానసిక ప్రశాంతత కోసం ప్రతిరోజు ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని,తద్వారా మనిషికి ఏకాగ్రత ల భిస్తుందని కాంతి జగత్ వ్యవస్థాపకులు ఆస్టల్ శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో విశ్వకాంతి టీంఆధ్వర్యంలోధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం జీవితం కోసం ధ్యానానికి సమయం కేటాయించాలని అన్నారు. ధ్యానంతో మెరుగైన ఆరోగ్యం పెంపొంది, మానసి క ప్రశాంతత లభిస్తుంది అని చెప్పారు. మనిషిలో ని కోపతాపాలు తగ్గడం కోసం ప్రతి ఒక్కరూ ధ్యా నం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆస్టల్ శ్రీ కాంత్ జన్మదినం సందర్భంగా శ్రీకాం త్ సునీత దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమం సుల్తానాబాద్ కు చెందిన వో ల్లాల మంజుల అంజయ్య,ఎన్టిపిసి కి చెందిన పద్మజ,లక్ష్మి చంద్ర ,రత్న మాల, విజయలక్ష్మి ల ఆ ధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుల్తానాబా ద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొముర వెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారు పల్లకిషన్, మా ర్కెట్ డైరెక్టర్ పల్ల శ్రీనివాస్ ( వాసు), పట్టణ మహి ళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు బాదం వాణి, వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ యాంసానీ రమాదేవి తోపాటు పలువురు పాల్గొ న్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి..

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు ప్రారంభం



**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 21 (నినాదం న్యూస్):** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్ నగర్ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాలనీలలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు సిబ్బంది ప్రతిరోజూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో మరోసారి పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మనోహర్, తాజా మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పారిశ్రామిక నగరంలో..
# ప్రశాంతంగా పది పరీక్షలు

- 10 సెంటర్లు,164 మంది ఇన్విజిలేటర్లు
- హాజరైన 2032 మంది విద్యార్థులు



గాంధీనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద హాల్‌టికెట్లు పరిశీలిస్తున్న సిబ్బంది

**గోదావరిఖని,మార్చి 21(నినాదం):** శుక్రవారం మొదలైన పదవతరగతి వార్షిక పరీక్షలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటిరోజు కావటంతో నగరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్ణీత సమయానికి గంటముందే సెంటర్ల వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో పరీక్ష ఉదయం 9.30 కు మొదలై మధ్యాహ్నం 12.30కు ముగిసింది. కాగా రామగుండం కమిషనరేట్ పోలీసులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. విధ్యాశాఖ ఉన్నతాధికా రులు 164 మంది ఇన్విజిలేటర్లను నియమించగా,రామగుండం మండలంలోని మొత్తం 10 సెంటర్లకు గానూ, 2032 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. ఎండ తీవ్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తాగునీరు మొదలగు తగిన ఏర్పాట్లు చేయటంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు.



ఎన్ టి పి సి. టి టి ఎస్‌లోని జడ్పీ పాఠశాలలో....

## విఘ్నేశ్వరుడికి 18 బంగారు పుష్పాలతో..
# సువర్ణ పుష్పార్చన



**అల్వాల్, మార్చి 21( నినాదం న్యూస్):** కనజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి శుక్రవారంమరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కా నాజిగూడలో స్వామివారికి 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన గావించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఏప్రిల్ 16 నుండి 18 వరకు నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శాస్త్రి తెలిపారు. వార్షికోత్సవాలలో భాగంగా ప్రత్యేక హోమాలు ఉంటాయని భక్తులు గోత్రనామాలతో ఆలయంలో నమోదు చేసుకోవాలని తెలియపరిచారు .ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డా..
# మల్కాజ్‌గిరి గడ్డా..

- రాజకీయ నేతల అనుచరులమంటూ బరితెగింపు
- నిర్మాణాలపై జీహెచ్ఎంసీ ఎనలేని ప్రేమ
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం
- జీహెచ్ఎంసీ ఆదాయానికి కోట్లలో గండి

**అల్వాల్, మార్చి21 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది. ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు పిలుస్తున్నాయి. దీంతో జిహెచ్ఎంసికి రావాల్సిన కోట్ల రూపాయలు ఆదాయానికి గండి పడుతుంది. ఆనంద్ బాగ్ పోస్ట్ ఆఫీస్ పక్కన అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుండగా.. నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రేమ్ విజయనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. నామమాత్రంగా జి-ప్లస్-1 పర్మిషన్ తీసుకొని సెట్ బ్యాక్ లేకుండా నాలుగు ఫోర్లు వేసి పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంటి యజమానులతో టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మకై



అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పైస్థాయి అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ప్రశాంతంగా పది పరీక్షలు

**కొడంగల్, మార్చి 21 (నినాదం న్యూస్):** పదోతరగతి బోర్డు పరీక్షలు మొదటి రోజు కొడంగల్ మండలంలో ప్రశాంతంగా కొనసాగినాయి. నాలుగు పరీక్షా కేంద్రాల్లో 919మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 912మంది విద్యార్థులు హాజర్వగా 07 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. కొడంగల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం లో 259 మంది విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాల రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఎ-కేంద్రంలో 273 మంది హాజర్వగా 4గురు గైర్హాజరయ్యారు. బి-కేంద్రంలో 192 మంది హాజరవ్వగా 02 గైర్హాజరు అయ్యారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రొబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు పాల్గొన్నారు.

NINADAM CINEMA


# మత్తెక్కిస్తున్న వామికా గబ్బి



సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓర కంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.

## నేను వోడ్కాను తప్పితే..
# దేనినీ ప్రమోట్ చేయను

\- రాంగోపాల్‌వర్మ



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వివాదం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలతో పాటు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. అయితే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించాడు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం శారీ. ఈ సందర్భంగా ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకలో ఆర్జీవీ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ గురించి మాట్లాడుతూ.. నాకు బెట్టింగ్ యాప్స్ గురించి తెలియదు. ఎందుకంటే ఇంతకుముందు కూడా నేను ఎటువంటి యాడ్‌లలో నటించలేదు. అలాగే నా సోషల్ మీడియా అకౌంట్స్‌ని కూడా ప్రమోషన్‌కి వాడలేదు. ఒకవేళ నేను ప్రమోట్ చేయాలి అనుకుంటే వోడ్కానే ప్రమోట్ చేస్తా.. బెట్టింగ్ యాప్స్ కాదు అన్నారు.

## అప్పటికీ.. ఇప్పటికీ
# శ్రీయది ఒకటే అందం



టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్సతో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపోగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.

# సమంతకు ఓటీటీ అవార్డు



టాలీవుడ్ స్టార్ నటి సమంతకు ఓటీటీ ఉత్తమ నటి అవార్డు దక్కింది. సామ్ నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ' లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతను ఈ పురస్కారంతో సత్కరించింది. దీన్ని గెలుచుకోవడంపై సామ్ సంతోషం వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్ వల్లే తాను ఈ సిరీస్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగినట్లు చెప్పుకొచ్చింది. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపింది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు సామ్ చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741